Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 97 విశాఖపట్నం, 21 జనవరి 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సముద్రంలో మురుగుపై బీజేపీ సాగర ఘోష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం భారతీయ జనతా పార్టీ మరియు మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో డ్రైనేజ్ గెడ్డలు నేరుగా సముద్రంలో కలవడం వలన సముద్ర జలాలను కలుషితమవుతున్నాయని, జాలరులు ఎండాడ నుండి జీవీఎంసీ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి జీవీఎంసీ కమీషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహా రావు మరియు బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి విచ్చేసారు.

ఈ సందర్భంగా జీవీఎల్ నరసింహా రావు మాట్లాడుతూ విశాఖకు విశిష్టత కలిగించి వన్నె తెచ్చిన సహజ వనరులు మన పొడవైన సాగర తీరమేనని, సాగరాన్ని విశాఖ వాసులు గంగాదేవిగా భావించి పూజలు సమర్పిస్తూ ఉంటారన్న విషయం మీకు విదితమేనని అన్నారు. విశాఖ సాగర తీరం ప్రతి

(మిగతా 2లో)

అరకులో 'రా-కదిలి రా' బహిరంగ సభ

అరకులోయ,, (విశాఖ సమాచారమ్): నాకు నచ్చిన ప్రాంతం అరకు. పచ్చని కొండలతో కోనసీమ, పచ్చటి కొండలతో అరకు అలరిస్తుంది. అరకు కాఫీ కి నేనే పెరు పెట్టాను. అరకు కాఫీ కి రుచి ప్రత్యేకంగా ఉంటుంది. ప్యాకిస్ లో కూడా అరకు కాఫీ కి చోటు దక్కింది. టీడీపీ అరకు కాఫీ ప్రమోట్ దేస్తే... వైసిపి గంజాయి ని ప్రమోట్ చేశారు.

నేను రైతులను తప్పు పట్టను. రైతు కి గిట్టుబాటు ధర ఇస్తే ఈ పరిస్థితి రాదు. బెన్నాలజీ అందరికి అందుబాటులోకి వచ్చింది. దీనిని అందరూ చక్కగా వినియోగించుకోవాలి. నమ్మించి గొంతు కోసేవాడు జగన్.

చైతన్యం అనే పేరు పెట్టి గిరిజనులను అభివృద్ధి చేసింది టిడిపి. గిరిజన ప్రాంతంలో వారికి ఇళ్కడ గిరిజనులకు ఇవ్వాలని జీవో 3 ఇచ్చాను. ఇళ్కడ ఉన్న గిరిజనుల వైసిపి ఓటు వేశారు. మరి నేను ఇచ్చిన జీవో 3 ఎందుకు అమలు చెయ్యలేదు. జాబ్ క్యాలెండర్ అన్నారు ఇచ్చారా..ప్రింటింగ్ ప్రెస్ లో ఉంది.

నిన్న అంబెద్కర్ విగ్రహం ప్రారంభించి గొప్పలు చెప్పున్నాడు. మరి జీవో నెంబర్ 3 ఎందుకు అమలు చెయ్యడం లేదు. మళ్ళీ టిడిపి వస్తే జీవో3 రద్దు చేస్తాం.

ఐదేళ్లలో ఒక్క మంచి పని చేశాడా.. 16 గిరిజన పథకాలు రద్దు చేసాడు. గిరిజన బిడ్డలకు ఐఏఎస్ ఐపీఎస్ కోచింగ్ ఇప్పించే పథకం పెట్టాను..అది కూడా తీసేసారు. గిరి పుత్రిక కళ్యాణ్ యోజన తొలగించారు. జెన్జ్ అవైల్ స్కూల్ ప్రవేశ పెట్టాను వాటిని కూడా రద్దు చేశారు. టై కార్ నుంచి నిధులు తీసుకోలేదు. గిరిజన ప్రాంతంలో దోమ తెరలు ఇచ్చాం. పోషక ఆహారం అందించాము. జగజీవన్ మిషన్ లో నిధులు తెచ్చా.

గిరిజన ప్రాంతంలో అంబులెన్స్, ఫీడర్ అంబులెన్స్ పెట్టాం వాటిని తీసేసారు. 184

(మిగతా 2లో)

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులందరూ సమన్వయంతో వ్యవహరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ఆయా శాఖల పరిధిలో చేయాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశం శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ పీసీ హాలులో ఆయన అధ్యక్షతన జరిగింది. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను విధిగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

వేడుకలు నిర్వహించే మైదానాన్ని సిద్ధం చేయాలని, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పోలీస్, జీవీఎంసీ అధికారులకు సూచించారు. ప్రొటోకాల్ బాధ్యతలు, సీటింగ్ ఏరేంజ్మెంట్లు చూసుకోవాలని అర్డీవోకు చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు గత ఏడాది మాదిరిగానే నిర్వహించాలని, ఈ ఏడాది మరిన్ని విభిన్నమైన తెలుగు పాటలను ఎంపిక చేయాలని డీఈవోకు సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, ప్రత్యామ్నాయంగా జెనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా

(మిగతా 2లో)

అపూర్వరీతిలో స్వాగతించిన విద్యార్థిలోకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం ఉదయం వీసీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండవ పర్యాయం ఆయనను వీసీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏయూ పరిపాలనా భవనం వద్దకు చేరుకున్న ఆయనకు రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మొక్కను అందించి స్వాగతించారు. అనంతరం వర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యుల నుంచి

(మిగతా 2లో)

అయోధ్య రామమందిర ప్రతిష్ఠా ముహూర్త పరిశీలన



అయోధ్యలోని శ్రీరామ్‌లల్లా (బాలరాముని) విగ్రహ ప్రతిష్ఠ ఈనెల 22న మధ్యాహ్నము 12:29 - 8 సెకన్లు సమయానికి జరుగనున్నట్లు మనందరకూ తెలిసిన విషయమే కదా! అయితే, ఆ ముహూర్తం సరియైనదేనా? పుష్య మాసంలో ప్రతిష్ఠ చేయవచ్చునా ? ఇటువంటి సందేహాలు చాలామంది లేవనెత్తుతున్నారు. అందువలన వివరంగా పరిశీలన చేద్దాం.

1. అసలు పుష్య మాసంలో ప్రతిష్ఠ సరియైనదేనా?

సమాధానం:- నిస్సందేహముగా సరియైనదే?

దేవతా ప్రతిష్ఠలకు పుష్యమాసం పనికి వస్తుందని జ్యోతిష గ్రంథాలలో ఉన్నదే.

" **నర్వేషాం పౌషమాహా ద్వౌ ఏబుధస్థాపనే శుభౌ** " - అని బృహస్పతి తెలిపినదే. అంటే ఏ దేవతకైనా సరే పుష్యమాసం, మాఘమాసం శుభకరం అని అర్థము. పైగా, ఒక్కొక్క మాసంలోని ప్రతిష్ఠకు ఫలితాలను కూడా తెలుపుతూ . . . పౌషేబిరాజ్యవిపృద్ధిస్యాత్ .... అని కూడా తెలియజేయడం జరిగింది. దీనర్థమేమంటే... "పుష్యమాసంలో దేవతా ప్రతిష్ఠ జరిగితే, రాజ్యం విశేషంగా అభివృద్ధిని పొందుతుంది".

మన తెలుగు రాష్ట్రాలలో పుష్యమాసం అంటే శూన్య మాసం అని తలుస్తాము. అయితే, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశిస్తే పుష్యమాసం వివాహం, గృహారంభ-ప్రవేశాదులకు పనికి వస్తుందని ముహూర్త గ్రంథాలలో స్పష్టంగా ఉంది. మకరస్థే సూర్యే పౌషే శుభమ్ అని అంటూ నిషేధస్తు ధనురర్క విషయః అని పీయూషధారయందు స్పష్టపరచటం జరిగింది.

2. తిథులలో ద్వాదశి తప్ప ఇంకేమీ దొరకలేదా ?

సమాధానం : ద్వాదశి తిథికి అధిపతి విష్ణుభగవానుడు.

యద్దినే యస్యదేవస్య తద్దినే తస్యసంస్థితిః" - అని నారదమహర్షి వాక్యము. అందువలన విష్ణు భగవానుని అవతారమైన శ్రీరామచంద్రుని ప్రతిష్ఠ కు ద్వాదశి ని మించిన తిథి ఏమున్నది? **ద్వాదశ్యాం హరేశ్చ.....** అని అగ్నిపురాణమందు కూడా ఉన్నది.

3. ప్రతిష్ఠ మిట్టమధ్యాహ్నం చేయరమేమిటి ?

సమాధానం: అభిజిత్ - ముహూర్తంలో ఏమి చేసినా అక్షయఫలితాన్ని ఇస్తుందని మత్స్యపురాణ వచనం.

అంతేకాక, శత్రునిర్మూలనం కూడా జరిగి తీరుతుంది.

4.శుభముహూర్తమేనా? గ్రహస్థితి బాగుందా? చరలగ్నంలో ప్రతిష్ఠ ఏమిటి?

సమాధానం : ముహూర్తం బాగుంది. లగ్నంలో గురుడున్నాడు. ఎన్ని దోషాలను పోగొట్టే విధంగా లగ్నబలాన్ని కలిగి ఉంది. స్థిర, ద్విస్వభావ లగ్నాలు ఏవీ కూడా మేషలగ్నమంత బలం కలిగి లేవు. మేషం చరలగ్నమైనా, నవాంశ లో ద్విస్వభావ లగ్నం అవడం, శుక్రుడు లగ్నాన్ని వీక్షిస్తూ ఉండటం వలన దోషరహితమైనది.

లగ్న స్థిరే చోభయరాశియుక్తే
నవాంశకే చోభయగే స్థిరేబివా .... అని వసిష్ఠ సంహిత.

పైగా లగ్నంనుండి ద్వితీయభావమందు (రాశియందు కాదని గమనించండి) చంద్రుడు ఉండటం ఎంతశుభప్రదమో వింశోపకబలం తెలిసినవారికి సులువుగా అవగతమౌతుంది. దీనివలన రాబోయే కాలంలో దేశమంతటా రామమందిరాలు నెలకొని, దేశం శుభపరిణామాలు చవిచూస్తుందని వసిష్ఠమహర్షి వచనం॥

లగ్నా ద్వితీయే శుభభేచరేంద్రా శ్చంద్రాశ్చ
పుత్రార్థ శుభప్రదాస్స్యుః.....

అందువలన ముహూర్త విషయం లో సందేహాలు మాని.... ఆ శ్రీరామమందిర ప్రతిష్ఠా మహోత్సవాన్ని వీక్షించి.... ఆరోజు మనఇంట దీపమాలికలను వెలిగించి..... దీపావళి పండుగ జరుపుకుందాం.....

జై శ్రీ రామ్ జై శ్రీ రామ్ జై శ్రీ రామ్

పంచాంగం కర్త. బ్రహ్మ శ్రీ బాణాల దుర్గాప్రసాదాచార్యులు
సిద్ధాంతి ముదుమళ్ళ. కోనసీమ జిల్లా.
సెల్: 9908781266



లోకసభ ఎన్నికల్లో బీజెపి , జేడీఎస్ ల రాజకీయ వ్యూహం



వచ్చే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడించడానికి కర్ణాటకలో కలిసి పోటీ చెయ్యాలని డిసైడ్ అయిన బీజేపీ, జేడీఎస్ పార్టీలు రాజకీయ వ్యూహాన్ని రచించడం ప్రారంభించాయి. కర్ణాటక రాష్ట్రంలో వీలైనన్ని లోక్ సభ స్థానాలను నిలబెట్టుకునేందుకు బీజేపీ, జేడీఎస్ పార్టీలు వ్యూహరచన చేస్తాంది. కేంద్ర హోమ్ శాఖా మంత్రి అమిత్ షా, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామిల మధ్య పొత్తు కుదిరిందని తెలిసింది.

కర్ణాటక రాష్ట్రంలోని మొత్తం 28 లోక్ సభ నియోజకవర్గాల్లో మూడింటిని జేడీఎస్‌కి వదులుకునేందుకు బీజేపీ సిద్ధమైందని తెలిసింది. మిగిలిన 25 లోక్ సభ నియోజకవర్గాల్లో బీజేపీ పోటీ చేస్తుంది. మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఇప్పటికే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, జేపీ నడ్డాతో సమావేశమై చర్చించారు. బుధవారం బీజేపీ హైకమాండ్ నేతలతో మాజీ సీఎం కుమారస్వామి చర్చించారు.

జేడీఎస్ పార్టీ ఏ నియోజకవర్గంలో మొగ్గుచూపుతున్నదో తెలుసుకుని ఆ ప్రాంతాల్లోని ఓటర్లు, అక్కడి ప్రజల కులాల లెక్కలపై చర్చించారని తెలిసింది. బెంగళూరు రూరల్ నియోజకవర్గంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తమ్ముడు, సిట్టింగ్ ఎంపీ డీకే సురేష్ పోటీ చేస్తున్నారు అయితే డీకే సురేష్‌ను ఓడించేందుకు బీజేపీ, జేడీఎస్ నేతలు ఇప్పటి నుంచి అనేక వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. ఈ నెలాఖరులో బీజేపీ, జేడీఎస్ అభ్యర్థుల తుది జాబితా వెలువడే అవకాశం ఉంది.

తుమకూరు, బెంగళూరు రూరల్ నియోజకవర్గాలను వదులుకోవాలని బీజేపీని జేడీఎస్ కోరింది. అయితే పలు లెక్కలు వేసిన బీజేపీ నేతలు మాత్రం మండ్య, హాసన్, కోలార్ లేదా చిక్కబళ్లాపురం నియోజకవర్గాలు జేడీఎస్ కు ఇవ్వడానికి ఫిక్స్ అయినట్లు బీజేపీకి చెందిన కొందరు నాయకులు తెలుపుతున్నారు. కర్ణాటకలోని 28 లోక్ సభ నియోజక వర్గాల్లో బీజేపీ-జేడీఎస్ పొత్తు పెట్టుకుని పోటీ చెయ్యాలని ఇప్పటికే డిసైడ్ అయ్యారు. బీజేపీకి ఏయే నియోజకవర్గాలు, జేడీఎస్‌కు ఏయే నియోజకవర్గాలు అనే సమాచారం ఇలా ఉంది.

బీజేపీ పోటీ చేసే లోక్ సభ నియోజకవర్గాలు ఇవే?

బెంగళూరు సెంట్రల్, తుమకూరు, బెంగళూరు సౌత్, బెంగళూరు నార్త్, బెంగళూరు రూరల్, మైసూర్, చామరాజనగర్, చిక్కమగళూరు, దావణగెరె, శివమొగ్గ, హవేరి, చిక్కబల్లాపూర్, ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, హుబ్బళి-ధారవాడ, చిత్రదుర్గ, బాగల్‌కోటే, బళ్ళారి, కొప్పల్, విజయపుర, కలబురిగి, బెళగావి, బీదర్, చిక్కోడి, రాయచూర్.

జేడీఎస్ పోటీ చేసే లోక్ సభ నియోజక వర్గాలు ?

మండ్య, హాసన్, కోలారు/ చిక్కబళ్లాపురం.

పంచాంగం

ఆదివారం 21-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
పుష్య మాసం

తిథి : శు. ఏకాదశి రా. 09.19
నక్షత్రం : రోహిణి తె. 05.29
వర్జ్యం : రా. 09.31 ల 11.14

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179

పని ప్రదేశాల్లో మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పని చేసే ప్రదేశాల్లో మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని, ఆప్తదకర, స్నేహపూర్వక వాతావరణంలో విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ సూచించారు. మహిళలను కుటుంబ సభ్యులా చూసుకోవాలని, వారి హక్కులకు ఎట్టి పరిస్థితుల్లోనే భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించరాదని హితవు పలికారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం - 2013పై స్థానిక జిల్లా కోర్టు నూతన భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు జరిగింది.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ మాట్లాడుతూ చట్టం తాలూక ఉద్దేశాలను, మహిళలకు కల్పించిన రక్షణ చర్యలను వివరించారు. చట్టం గురించి అధికారులందరూ క్షుణ్ణంగా తెలుసుకోవాలని, పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఆయా కార్యాలయాల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించి మహిళలపై వేధింపుల నిరోధక చట్టం గురించి విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. మాటల ద్వారా గానీ, చేష్టల ద్వారా గానీ, ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మహిళపై వేధింపు చర్యలకు పాల్పడరాదని అలాంటి సంఘటనలు జరిగినప్పుడు జిల్లా అధికారులు చట్టంలో పేర్కొన్న నిబంధనలను, నియమావళిని పాటించాలని సూచించారు. ఈ క్రమంలో ఆయనతో పాటు కార్యక్రమంలో భాగస్వామ్యమైన పలువురు న్యాయ నిపుణులు పలు అంశాలపై వారి అభిప్రాయాలను, అను భవాలను అవగాహన సదస్సులో పంచుకున్నారు.

సదస్సులో విశాఖ పట్టణం మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి ఎన్. శ్రీదేవి, విశాఖపట్టం కోర్టు రెండో అదనపు జడ్జి ఎం. వెంకటరమణ, ఇతర అదనపు న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి. శేషమ్మ, ఇతర సీనియర్ సివిల్ జడ్జిలు, పలువురు మేజిస్ట్రేట్లు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, ప్రయివేటు సంస్థల ప్రతినిధులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, న్యాయవాదులు, కోర్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముడసర్లోవ పార్కు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమావారమ్): ముడసర్లోవ పార్కు అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన రెండవ జోన్ పరిధిలోని ముడసర్లోవ పార్కును అధికారులతో కలసి సందర్శించారు.

ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ ముడసర్లోవ పార్కు ఎంతో పురాతణమైనదని, ఆకర్షణీయమైన చెట్లకు అటుకం కలిగించకుండా దీనిని పునరాభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రకృతికి సహజ సిద్ధంగా ఉండే విధంగా ఈ ముడసర్లోవ పార్కును సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందించి ప్రణాళికలకు అనుగుణంగా అంచెలంచెలుగా బెండరు ప్రక్రియ ద్వారా పార్కును అభివృద్ధి పరచాలని ఆదేశించారు. ముఖ్యంగా పార్కులో ఆకర్షణీయమైన మొక్కలతో గార్డెన్ లను ఏర్పాటు చేయడం, కెఫెటీరియా, వాటర్ ఫౌంటైన్స్, సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, హార్స్ రైడింగ్, విశ్రాంతి స్థలం, యోగ అవరణ, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా మొదలైన నకల సదుపాయాలతో రూపొందించి ప్రజలకు, సందర్శకులకు ఆహ్లదకరమైన వాతావరణం కల్పించే విధంగా పార్కు పునరాభివృద్ధి పనులు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజును కమీషనర్ ఆదేశించారు.

ఎంతో విస్తీర్ణం గల ముడసర్లోవ పార్కును ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ముడసర్లోవ రిజర్వాయర్ తో పాటు పార్కును సందర్శించేందుకు, సేదతీరేందుకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. పార్కులో వాటర్ ఫిల్టర్ గ్యాలరీలో నీటి నిల్వల చలన దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం ముడసర్లోవ పార్కు నందు తూర్పు భాగాన పాత పార్కు ప్రదేశంలో అధికంగా వ్యర్థాలు కలిగి ఉండడం గమనించి, ఈ ఆహ్లదమైన పార్కు నందు వేసిన షామియానాలను తొలగించి ఆ ప్రాంతాన్ని నిత్యం పరిశు భ్రత చేపట్టేలా సంబంధిత గుత్తేదారునికి ఆదేశించాలని జోనల్ కమిషనర్ కు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి రెండవ జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజు, హార్టికల్చర్ అధికారి గాజిబాబు, కార్యనిర్వాహక ఇంజనీరు శాంతిరాజు, అసిస్టెంట్ ఇంజనీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

సముద్రంలో మురుగు పై బీజేపీ సాగర ఘోష

సంవత్సరం లక్షలాది దేశ విదేశీ పర్యటకులను ఆకర్షిస్తుంది, ఇటువంటి విశిష్ట మరియు ప్రాముఖ్యత కలిగిన మన సాగర తీరం గెడ్డల ద్వారా పారుతున్న మురుగు నీరు మరియు ఘన వ్యర్థాల చలన భయంకరమైన మురికి కూపంలా మారి ప్రజలకు, నగరానికి విచ్చేసే పర్యాటకులకు తీవ్ర అసౌకర్యాన్ని కలుగజేస్తుందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల చలన సముద్ర జీవాలకు, మత్స్య సంపదకు, మత్స్యకారులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని, అదేవిధంగా తీర ప్రాంతాల్లో నివసిస్తూ సముద్రాన్ని జీవనాధారంగా చేసుకున్న మత్స్యకార ప్రజలు అనారోగ్యానికి గురవటమే కాక ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని అన్నారు. మత్స్యకారుల పడవలకు తరచూ వ్యర్థాలు అడ్డుపడి వాటి మరమ్మతులకు కారణమవుతున్నాయని తెలుపుతూ, గాజు సెంకులు, ఇనుప మేకులు వంటి వ్యర్థాలు మత్స్యకారులకు మరియు పర్యాటకులకు గాయాలు చేస్తున్నాయని అన్నారు. మత్స్యకారులు అనేక చర్మ వ్యాధులకు కూడా గురవుతున్నారని, నియంత్రణ లేకుండా గెడ్డల ద్వారా సముద్రంలోకి చేరుతున్న మురునీరు, ప్లాస్టిక్, థర్మాకోల్, ఫ్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, పాత బట్టలు, రసాయనాలు వగైరా వ్యర్థాలను తక్షణమే నిలిపివేయక పోతే ప్రజల ఆరోగ్యం పైన, పర్యాటక రంగం పైన శాశ్వత ప్రభావం పడటమేకాక పర్యావరణ సమతుల్యానికి తీవ్ర విఘాతం కలుగుతుందని, ఇప్పటికే తీర ప్రాంతంలో ఉన్న అనేక స్మశాన వాటికల చలన పర్యాటక రంగానికి తీరని నష్టం జరుగుతుందని జీవీఎల్ నరసింహారావు అన్నారు.

బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ సముద్రతీరంలోకి నేరుగా మురుగునీరు మరియు ఇతర వ్యర్థాలను వదలరాదన్న సిఆర్‌జెడ్ నిబంధనలను ఉల్లంఘించడం చలన ఈ విధమైన తీవ్ర నష్టం జరుగుచున్నదని, విశాఖ జిల్లా భారతీయ జనతా పార్టీ నిర్వహించిన 'సాగర ఘోష' కార్యక్రమంలో నిర్ధారణయ్యిందని తెలిపారు. కావున తక్షణమే GVMC వారు మురుగునీరు మరియు ఘనవ్యర్థాలను నిరోధించే విధంగా CRZ మరియు స్మార్ట్ సిటీ నిబంధనలను అమలు చేయవలెనని మత్స్యకార సంక్షేమ సమితి మరియు విశాఖ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని, అంతేకాకుండా ప్రజలకు కూడా సముద్ర కాలువ్వల పై తగు అవగాహన కలిగించి, ఆ తదుపరి కాలువ్వానికి కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మరియు మత్స్యకార సంక్షేమ సమితి అభ్యర్థిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత రాజ్, మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు ఉమ్మడి మహేష్, ముల్లయ్య, సత్తియ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు, తాతపూడి ప్రదీప్ కుమార్ మరియు అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

అరకులో రా కదిలిరా బహిరంగ సభ

మొబైల్ సెల్ టవర్లు ఏర్పాటు చేసాం. ఏజెన్సీ లో బాక్సైట్ తవ్వకాలు ఆపుచేసాం. ఇప్పుడు లాట్ లైట్ పేరిట తవ్వుతున్నారు.

ఐదేళ్లలో ఒక్క రోడ్ వేసిన పాపాన్న వైసీపీ ప్రభుత్వం లేదు. చివరికి రోలి మోతలే గిరిజనానికి మిగిలింది. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లు పెట్టాం, మహా ప్రస్థాన వాహనాలు ఏర్పాటు చేసాం. అన్ని నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోయాయి. విద్యుత్ చార్జీలు పెంచారు..ఒకప్పుడు 200 ఉంటే ఇప్పుడు వెయ్య రూపాయలు గా పెంచారు. 149 రూపాయలకే కేబుల్, బ్రాడ్ బ్యాండ్ సేవలు ఇచ్చాం.

పేదలు కాస్త ఉపశమనం కోసం తాగే మద్యం ధరలు పెంచారు. అసలు ఏనని పేర్లు బ్రాండ్లు ..ఆయనే తయారు చేస్తారు, ఆయనే అమ్ముతారు. మద్యం వల్ల 30 వేల మంది మృతి చెందారు. మంగళ సూత్రాలు తెంపడానికి ఈ ప్రభుత్వం పని చేస్తాంది. విశాఖ అంటే ప్రేమ అంటాడు, మూడు రాజధానులు అంటాడు, ప్రాభాను అభివృద్ధి చేసింది టిడిపి నే. రుషి కొండను బోడి గుండు చేసాడు..రేపటి రోజు అరకు వస్తే ఇక్కడ కొండలు గుండు గిస్తారు..

మైనింగ్ లో కేబినెట్ -3 చేశారు. పోలవరం పూర్తిగా నిర్లక్ష్యం చేసాడు. పోలవరం ముంపు ప్రాంతాలకు ప్రత్యేక జిల్లా చేసి అభివృద్ధి చేస్తాను. పోలవరం లో ఏడు మండలాలకు న్యాయం చేస్తాం. అమరావతి ని నాశనం చేసాడు. నిన్న కడప వెళ్తే ..హూ కిల్లర్డ్ బాబాయి అని అడిగారు. వైసిపి పని అయ్యిపోయింది. రాష్ట్రంలో ఏ ముగ్గురు ని అడిగిన ఈ సారి టిడిపి జనసేన కూటమికి ఓటు వేసుకుంటాం అంటున్నారు. వచ్చేది టిడిపి జనసేన ప్రభుత్వం వస్తాంది.

హామీల మీద : ఇంట్లో ఆడబిడ్డలు ఉంటే నెలకు 1500 ఇస్తాం. చదువు కుంటున్నా వారికి 15000 రూపాయిలు ఇస్తాం. ధరలు నియంత్రణ చేస్తాం. ఉచిత ఆర్టిసి ప్రయాణం ప్రవేశ పెడతాను. డి ఎస్ సి పెడతాం. 20 లక్షల ఉద్యోగాలు అందిస్తాం. నిరుద్యోగ యువతకు భృతి ఇస్తాం. ఈ ప్రభుత్వానికి 81 రోజులే ఉంది. టిడిపి అవసరం ఈ రాష్ట్రానికి ఉంది. నాకు అధికారం కొత్త కాదు, ఎన్నో రికార్డులు సృష్టించాను. ఇక్కడ లాగా తెలంగాణ లో మానసిక రోగి అధికారంలో లేదు.

గిరిజన ప్రాంత అభివృద్ధి పై గిరిజనుల కోసం నిధులు అందిస్తాను. నేను అరకు ను దత్తత తీసుకున్నాను. జన్మ భూమి స్ఫూర్తి తో అభివృద్ధి చెందిన వారు..ఒక్కొక్కరు 5, 10 కుటుంబాన్ని దత్తత తీసుకోవాలి విద్య మీద దృష్టి పెట్టాలి. అరకు ప్రాంతంలో వాణిజ్య పంటలు వెయిస్తాం. గిడ్డంగులు ఏర్పాటు చేసి ఫుడ్ ప్రాసెస్ చేయిస్తాను. మంచి పరిపాలన అందిస్తే ప్రజలు అభివృద్ధి చెందుతారు. కులం తిండి పెట్టదు.. మతాలు పేరిట కులాలు పేరిట విభేదాలు ఉండకూడదు..

మాపై పెత్తందారులని విమర్శిస్తున్నారు. దేశంలో ఉండే అందరి సీఎంలు కంటే ధనవంతుడు. ఈ అరాచక పాలన పోవాలి. జగన్ ఎలా సంపాదించాడో..ఆ మంత్రం చెబితే ఇక్కడ గిరిజనులు కోటీశ్వరులు అవుతారు. వైసీపీ పార్టీ 90 మంది ఓడిపోతారని సర్వ్ లో వచ్చింది. కెట్టి ఫాల్గుణ, కొట్టగొల్లి భాగ్యలక్ష్మి, గసులు దోచుకున్నారు

టిడిపి ఉంటే ఇప్పటికే గిరిజన విశ్వవిద్యాలయం వచ్చేసిస్తుంది. దళితుడుని ఎమ్మెల్సీ కి ఉరేగించుట సన్మానాలు చేస్తున్నారు. అరకు కేంద్రం గా పర్యటకాన్ని అభివృద్ధి చేస్తాం.

40 రోజులు నుంచి అంగన్వాడి సమ్మె చేస్తుంటే పట్టించుకోవడం లేదు. అరకు శాసన సభకు సియ్యారి దొన్ను దొర ను ప్రకటించిన చంద్రబాబు. అబ్రహం, కిడారి శ్రావణ్ కుమార్ లకు పార్టీ సముచితంగా చూస్తుందని ప్రకటించిన చంద్రబాబు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

శాఖల సాధించిన ప్రగతి నివేదికలను త్వరితగతన పంపించాలని చెప్పారు. ఈ ఏడాదిలో జిల్లా సాధించిన ప్రగతి విశేషాలను తెలియపరుస్తూ శకటాలను ప్రదర్శించాలని, అందరూ సమన్వయం వహించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

సమావేశంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్ అఖిల, సీపీవో శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరామ్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, డీఈవో చంద్రకళ, సివిల్ సప్లై, ఐసీడీఎస్, జీవీఎంసీ, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వలీతిలో స్వాగతించిన విద్యార్థిలోకం

అపూర్వ స్వాగతం లభించింది. ఏయూలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులు సైతం విచ్చేసి ఆచార్య ప్రసాద రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ తమ ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎన్ఎసిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో కలిసి పుష్పాంజలి అర్పించారు. అనంతరం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమని ఏయూ రుజువు చేసిందన్నారు. వందలాది విద్యార్థులు చూపిన ప్రేమ, అభిమానం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చాయని, గత నాలుగున్నర ఏళ్లుగా పడ్డ కష్టం, చేసిన అభివృద్ధిని గుర్తించి, ప్రశంసించే తత్వం వారిలో ఉండటం ఆశ్చర్యపరిచిందన్నారు.

ఇటీవల ఏయూ సాధించిన నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్, 3.74 సిజిపిఎ దీనికి నిదర్శనమన్నారు. నేడు ఏయూ దేశంలోనే 2వ స్థానంలో నిలచిందన్నారు. కార్పొరేట్ విద్య సంస్థలకు ధీటుగా ఏయూ అభివృద్ధి సాధించిందన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏయూను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసామన్నారు. క్రమశిక్షణ పెంపొందిస్తూ, గాడితప్పిన వ్యవస్థను చక్కదిద్దామన్నారు. ఈ ప్రక్రియలో సిబ్బంది పనితీరు, నిబద్ధత తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చాయన్నారు. నేడు తనకు రెండవ పర్యాయం వీసీగా అవకాశం ఇవ్వడం సంతోషాన్ని ఇస్తాందన్నారు.

ఇప్పటికే ఏయూ ఒక నూతన శిఖరాన్ని చేరుకుందని, దీనిని నిలుపుకుంటూ మరింత ఉన్నతంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రానికి ఉపయుక్తంగా ఏయూను నిలపడానికి పనిచేస్తామన్నారు.ఏయూ అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు, ఉద్యోగులు, విద్యార్థుల తల్లిదండ్రులు,పరిశ్రమల భాగస్వామ్యం, సహకారం ఎంతో ఉందన్నారు.

శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం...

ఆంధ్రవిశ్వవిద్యాలయం 2025-26లో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ప్రారంభోత్సవ, ముగింపు వేడుకలకు దేశ ప్రధాని, రాష్ట్రపతులను ఆహ్వానిస్తామన్నారు. అదే విధంగా ప్రతీ నెల ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా ప్రణాళిక చేస్తామన్నారు. దీనికి సంబంధించిన కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో పూర్వ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య జి.నుబ్రహ్మణ్యంలతో పాటు పలువురు సీనియర్ ఆచార్యులు భాగస్వాములవుతారన్నారు.

గ్లోబల్ డెస్టినేషన్ ఫర్ ఎడ్యుకేషన్‌గా భారతిని నిలపాలని ప్రధాని మోదీ ఆశిస్తున్నారన్నారు. ప్రధాని చెప్పిన విధంగా దేశానికి అమృతకాల్ నడుస్తోందని, ఏయూకు సైతం అమృత్ కాల్ నడుస్తోందని అన్నారు. రానున్న మూడు సంవత్సరాలు విశేష కృషిచేస్తామన్నారు.

అందరికీ సమాన భాగస్వామ్యం కల్పిస్తూ వర్సిటీని సమగ్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

రూసా 3లో భాగంగా మెరుగైన నిధులను ఏయూ సాధిస్తుందన్నారు. ప్రస్తుతం సాదించిన నాక్ స్కోర్‌తో ఏయూ విదేశాలలో సైతం తమ కేంద్రాలను ప్రారంభించే అవకాశం ఉందన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిపైనే తన దృష్టి ఉంటుందన్నారు.

విలేకరులు అడిగిన రాజకీయ ప్రవేశం ఉంటుందా అన్న... ప్రశ్నకు సమాధానమిస్తూ తనకు విద్య బోధన అంటే ఇష్టమని, దీనికోసం సాఫ్టవేర్ రంగంలో ఎన్నో ఉన్నత అవకాశాలు వచ్చినా వదులుకున్నానన్నారు. వేలాది మంది విద్యార్థులను సాఫ్టవేర్ నిపుణులుగా అందించానన్నారు. వారి సంతోషం, అభివృద్ధి తనకు ఎంతో విలువైన సంపదగా నిలుస్తాయన్నారు. అయితే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అంటే చాలా ఇష్టమని, కష్టాలకు కుంగిపోకుండా పోరాడాలి, లక్ష్యాన్ని సాధించాలి అనడానికి ఆయన ప్రత్యక్ష నిదర్శనం నిలుస్తారని అన్నారు. రాజకీయ నాయకులతో తాను సన్నిహితంగా ఉండటానికి కారణం వారి సహకారంతో ఏయూ అభివృద్ధికి బాటలు వేయడమే తన ఏకైక లక్ష్యమన్నారు. ఏయూ భూముల పరిరక్షణకు, మైదానాలను అభివృద్ధి చేయడానికి రాజకీయ నాయకుల సహకారం, సంబంధంతోనే సాధ్యపడిందని గుర్తుచేసారు. తనకు రాజకీయాలలో వెళ్లాలనే ఆలోచన లేదన్నారు.

ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్,ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ పూర్వ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ,ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు,పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య జి.నుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్స్, డీన్స్, ఆచార్యులు,ఉద్యోగులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 21-01-2024

రేపు అయోధ్యరాముని ప్రాణప్రతిష్ట

అయోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ట కార్యక్రమం 22న జరుగుతుంది. దేశంలోని 70% హిందువులు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. మంచిదే. కానీ మందిర నిర్మాణాన్ని సాధించడం ఎంత ముఖ్యమో దాన్ని నిలబెట్టుకోవడం అంతకంటే ముఖ్యం. 22 తర్వాత ఎవరి బిజీలోకి వాళ్ళు వెళ్ళిపోతారు, గుడి నిర్మాణానికి లక్ష మంది వస్తే దాని రక్షణ గురించి ఆలోచించేవాళ్ళు, అవసరమైతే వచ్చేవాళ్ళు 100 మంది కూడా ఉంటారో ఉండరో చెప్పలేము. ఇది చరిత్ర చెప్పిన సత్యం, అది వేలసార్లు నిరూపించబడింది, యూపీ ప్రజలు గతంలో ఎప్పుడు లేనంత ప్రశాంతంగా జీవిస్తున్నారు. యోగి ప్రభుత్వం గుండాయిజాన్ని సమూలంగా పెకలించివేసింది. ఇంతకాలం గూన్డాలని పెంచి పోషించిన సమాజ్ వాది పార్టీని హిందువులు ఇంకా ఆదరిస్తూనే ఉన్నారు. దానికి కారణం కేవలం కులమే. ఆ పిచ్చి నుండి హిందువులు బైటికి రాకపోతే యూపీ మళ్ళీ ముస్లింల ఏలుబడిలోకి పోయి కొత్తగా కట్టిన రామ మందిరానికి ఎవరూ రాకుండా అడ్డు కట్ట పడిపోతుంది. సమాజవాది పార్టీ పూర్తిగా ముస్లిం పార్టీ. కాంగ్రెస్‌ని మించి 10 రెట్లు ఇస్లాం పిచ్చి సమాజవాది పార్టీ సొంతం. వందల సంఖ్యలో హిందూ గుళ్ళు కూల్చిన వ్యక్తి అఖిలేష్ యాదవ్, వందల మంది రామ భక్తుల్ని చంపిన వాడు ములాయం సింగ్ యాదవ్. ఆ వంశం మొత్తం ముస్లిం ప్రేమికులే. హిందువులలో ఉన్న వైరైటీ పిచ్చే వాళ్ళ నాశనానికి ప్రధాన కారణంగా మారుతోంది. సమాజ్ వాది పార్టీ పాలనలో హిందువులు బానిసల్లా బతికారు. ఘోరమైన చావులు చచ్చారు. అభివృద్ధి లేదు, ఉద్యోగాలు లేవు, అయినా కేవలం కులపిచ్చితో సమాజ్ వాది పార్టీని గెలిపించారు. మళ్ళీ అదే తప్పు చేయరని గ్యారంటీ లేదు. ప్రశాంతత బోరు కొట్టి వైరైటీ కోసం మళ్ళీ గుండా రాజ్యం కోరుకుంటారు, లేదా కర్ణాటక, తెలంగాణాలలో లాగా నెలకు రూ.3000లు బిచ్చం వేస్తాం అంటే ఎవరికైనా ఓటు వేస్తారు. ఆ తప్పు జరగకుండా నిరంతరం గతపు రాక్షసాల్ని గుర్తు చేస్తూ ఉండాలి. చేయక పోతే గతంలో వందల్లో చంపబడ్డ హిందువులు ఇక ఇప్పుడు లక్షల్లో చంపబడతారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. eT-BR-WAT-01-2024, తేదీ: 13.01.2024

పని పేరు: మిషన్ 3000 MT దృఢమైన వాల్లేరు డీవిజన్ యొక్క భద్రీ-బచేలి సెక్షన్ మధ్యన RDSO25T యాక్సిల్ లోడు U/S OWG తోటి పంతెన నెం. 1205 (5x30.5M) BGML U/S OWG యొక్క స్థపించు, ఫౌండేషన్, ఎరక్షన్ మరియు టీ-గిర్డరింగ్.

సుమారు పని విలువ: ₹ 8,88,21,752.25.

బయానా: ₹ 5,94,100/-. పని పూర్తి చేయు కాలం:12 (పన్నెండు) నెలలు

చివరిగా మూసివేసే తేదీ మరియు సమయం: 08.02.2024న 1500 గంటలు.

బందుకు సంబంధించిన మార్పులేదా అదనపు ఇ-టెండర్లకు సంబంధించిన వాటిపై / కొటేషన్ / స్పెక్స్ లేదా స్పష్టతలకు తగు సంస్థ లేదా సెక్స్, ఫైస్, సమాలంతో అందుబాటు మరియు/లేదా టీ అంగీకరించడమైన, అర్హత కల్గిన మార్పులతో అర్హత చెల్లుబాటు కాకపోతే పరిగణించబడుతుంది మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడుతుంది.

పై ఇ-టెండరును సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభ్యమవుతుంది.

మీరు ఇచ్చినట్టి మీయొక్కటి ఈ టెండరు సంబంధించి పైన్నున్న మార్పులు/సవరణలు కోసం టెండరు మూసివేసే తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మళ్లీసారి చూడవలసినదిగా సలహాతీయబడినది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (కాంమర్షియల్) వాల్తేరు

PR-1002/O/23-24

ప్రజల ఆరోగ్య సమస్యలు స్పష్టంగా తెలుసుకొని పరీక్షలు నిర్వహించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రజల ఆరోగ్య సమస్యలను స్పష్టంగా తెలుసుకొని ఖచ్చితమైన ఆరోగ్య తనిఖీలు, రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహన రావు అన్నారు. శనివారం సీతానగరం పిహెచ్సి, పెదభోగిలలో ప్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ను తనిఖీ చేశారు. ఒపి నిర్వహణ రికార్డులలో నమోదు చేసిన ఆరోగ్య సమస్యలను ఆయన నిశితంగా పరిశీలించి వివరాలు స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. జ్వర సమస్య నమోదును పరిశీలించి చేపట్టిన నిర్ధారణ పరీక్షలు, ఫలితాలు, చికిత్స వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ల్యాబ్‌లో పరీక్షల రికార్డులు, నివేదికలు తనిఖీ చేశారు. ప్రధాన రహదారికి చాలా సమీపంగా ఉన్న నేపథ్యంలో పిహెచ్సిలో అత్యవసర చికిత్స కు అవసరమైన మందులు, పరికరాలు సిద్ధంగా ఉంచాలన్నారు. పిహెచ్సిలో వ్యాక్సిన్ నిల్వలు తనిఖీ చేసి ఉపయోగిస్తున్న వయల్స్ పై తేదీలను వైద్య సిబ్బంది స్పష్టంగా నమోదు చేయాన్నారు. వైద్య శిబిరంలో ఉన్న ప్రజలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పావని, సిహెచ్ఓ ఎస్వి రమణ, వైద్య సిబ్బంది,104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

జననేత సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన భీమిలి నేత

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాబోపుతున్న ఎన్నికలు తరుణాన్ని దృష్టిలో ఉంచుకుని 175 నియోజకవర్గాల్లో నూతన ఉత్తేజం తీసుకువచ్చి బలోపేతం చేయాలనే ఆలోచనతో సమావేశాలు నిర్వహించాలనే నేపథ్యంలో మొట్టమొదటిగా మూడు జిల్లాల ఆత్మీయ సమావేశం భీమిలి నియోజకవర్గంలో ఈ నెల 25 వ తేదీన పెట్టాలని నిర్ణయించడం జరిగింది.

ఆత్మీయ సమావేశం నిమిత్తం భీమిలి నియోజకవర్గం రూరల్ అర్బన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం మాజ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

సమావేశంలో భాగంగా అవంతి వైసిపి శ్రేణులతో మాట్లాడుతూ విజయం కోసం పోరాడే సైనికులకు ప్రతీ రోజు ఓ యద్ధం లాంటిదే, ఇది మన వైసిపి శ్రేణులు ఏ క్షణం మరవ కూడదని, జగనన్న చేసే యుద్ధం ప్రజల పక్కాన నిలిచి సంక్షేమం అభివృద్ధి వివక్ష చూపని పాలన అనే మూడు రకాల అయుధాలతో పెత్తందారులతో చేస్తున్న ప్రజా పరిపాలనా యుద్ధం. గెలిచేది ఆయన ఒక్కడే కాదు ఆయనతో పాటు మనం మనతో పాటు జనం కనుక మనలో ప్రతీ ఒక్కరు నేనే ఉన్నానా అనే పదాన్ని ఆలోచనను విడిచి మనం అనే దృఢమైన సంకల్పంతో గెలిచేది ఏమైనా మమ్మల్ని గెలిపించేది మీరు కనుక భారంగా కాకుండా ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకుని రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలని, దానికి స్ఫూర్తిని నింపే ఈ చక్కటి ఆహ్వానితో కూడిన ఈ ఆత్మీయ సమావేశంని విజయ వంతం చేయాలని అన్నారు. ఉన్నది మూడు నెలలు అని కాకుండా మూడు రోజులుగా భావించి ప్రతీ ఒక్కరు తమ తమ ఊళ్ళలో వార్డులలో పని చేయాలని దానితో పాటు ఈ సమావేశంని విజయ వంతం చేయాలని పిలుపు నిస్తూ మాట్లాడారు. మీరు నింపిన స్ఫూర్తితో మాలో నూతన ఉత్సాహం వచ్చిందని, జగనన్నను గెలిపించేందుకు అహర్నిశలు శ్రమిస్తామని భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు ముక్తకంఠంతో పలకడం జరిగింది.

ఈ సమావేశంలో రూరల్ అర్బన్ వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు - కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపిన సూకాంబిక పాలకవర్గం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ సూకాంబిక అమ్మవారి దేవస్థానంలో పది కోట్ల రూపాయిలతో పునర్‌నిర్మాణం అవుతున్న అమ్మవారి ఆలయంతో పాటు రోడ్డుని ఆనుకొని ఉన్న దక్షిణ రాజగోపురంని సుమారు 1కోటి 71 లక్షల రుపాయిలతో విశాలమైన రాతి రాజగోపురంగా నిర్మించడానికి, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రోడ్డు నుంచి గుడికి ఉన్న క్యూ కాంప్లెక్స్ మండపంను 1కోటి 60 లక్షల రూపాయిలతో మరింత విశాలంగా నిర్మించడానికి సి.జి.ఎఫ్ నిధులనుంచి 3 కోట్ల 31 లక్షల గ్రాంట్ మంజూరు అయ్యేలా సిఫార్సు చేయాల్సిందిగా చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈఓ బండారు ప్రసాద్, మరియు ధర్మకర్తల మండలి రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్‌కి చేసిన అభ్యర్థన మేరకు ఆయన తక్షణమే స్పందించి రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకి, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీకి, దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్‌కి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతూ సిఫార్సు చేసిన సందర్భంగా మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్‌కి చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈఓ, సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, ధర్మకర్తలు కృతజ్ఞతలు తెలియజేసారు.

కాత్తిపల్లి శాంతి కుమారికి అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది శ్రద్ధాంజలి ఘటించారు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): 40వ రోజు అంగన్వాడీల సమ్మె సందర్భముగా సమ్మె శిబిరంలో అంగనవాడి జిల్లా కార్యదర్శి గంటా జ్యోతి, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, ప్రాజెక్టు లీడర్స్ మంత్రాప అలివేలు, సాలూరు గౌరిమణి, సిఐటీయూ పట్టణ నాయకులు బొళ్ళ లక్ష్మి అధ్వర్యంలో సమ్మె కొనసాగించారు. శుక్రవారం కోసీసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, పెద్దపేట గ్రామంలో అంగనవాడి వర్కర్ కొత్తపల్లి శాంతి కుమారి సమ్మెకు జయలుదేరుతుండగా ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేయడం వల్ల ఆకస్మికంగా గుండెపోటుతో మరణించింది. ఈమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుబూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాంతి కుమారి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం ఎంత భయపెట్టినా బెదిరేది లేదని సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ కే. రాజేశ్వరి, బి.శాంతి, ఎం.గౌరీ, జయలక్ష్మి, రాజేశ్వరి, పార్వతమ్మ, అంగన్వాడీలు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు పాల్గొన్నారు.

అంగనవాడీల సమ్మెకు, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంఘీభావం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): 40 రోజులుగా అంగనవాడి సమస్యల పరిష్కరించాలని, జీతాలు పెంచమని సమ్మె చేస్తుంటే!ప్రభుత్వం స్పందించకుండా ఎస్మా చట్టాలు ఉపయోగించి,భయపెట్టే రీతిలో ప్రభుత్వ వ్యవహారశైలి సరైన పద్ధతి కాదని కార్మిక సంఘ నాయకులు అన్నారు. సిఐటియు పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి జీఎం.ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల రమణి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు టీ. జీవన్న, రైతు కూలీ సంఘం ఆంధ్ర ప్రదేశ్ జిల్లా సహ కార్యదర్శి మోనంగి భాన్కురావు,జిల్లా రైతు సంఘం కార్యదర్శి బంటు దాసు, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకట రమణ, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (ఏఐకేఎంఎస్) బి.నర్సింగరావు, అఖిలభారత వ్యవసాయ గ్రామీణ సంఘం జిల్లా కార్యదర్శి పి.సంగం, ఏఐ సిసి టియు నాయకులు దామోదర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఇమరికి బలరాం ఆధ్వర్యంలో అంగనవాడీలకు సంఘీభావం తెలుపుతూ! పార్వతీపురం ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద రాస్తారోకో చేసారు.కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని. నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మె పై ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె శనివారం నాటికి నలబై రోజులు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా నక్కపల్లిలో ఐసీడీఎస్ అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడు నాయుడులు సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత నలభై రోజులుగా రాజ్యాంగ బద్ధంగా శాంతియుతంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షా ఆరు వేల మంది అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమైన చర్య అన్నారు. ప్రభుత్వం పంతాలకు పట్టింపులకు పోకుండా వెంటనే స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనాలు, గ్రాట్యుయిటీ అమలు చేయాలని కోరారు. అధికారులు తమ వైఖరి మార్చుకోవాలని బెదిరింపులకు దిగిడం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గారాణి, యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు బి.సుబ్బలక్ష్మి, కవిత, సూకరత్నం, లక్ష్మి రాజ్యం, తులసి, లోవ, సత్యవేణి, లక్ష్మి, సీతారత్నం, వెంకటలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న వారణాశి అర్చకులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సింహాద్రి అప్పన్నను శనివారం వారనాసి, కాశి విశ్వనాధుని ఆలయ ప్రధాన అర్చకులు ఓం ప్రకాష్ మిశ్రా, అర్చకులు డాక్టర్ ధక్ నారాయణ్, చిల్లా అన్నపూర్ణ ప్రసాద్, చిల్లా జయరామ్ శాకులు దర్శించుకున్నారు.

వీరికి ఆలయ అధికారులు భ్రమరాంబ పర్యవేక్షణ అధికారి రమణ ధర్మకర్తలు మండలి సభ్యుడు గంట్లశ్రీను బాబు, పి అర్ ఓ నాయుడు సాదర స్వాగతం పలికారు. తదుపరి స్వామి వారి దర్శనము అనంతరము వేద పండితులు వేద ఆశీర్వచనం, స్వామివారి ప్రసాదాలను అందించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

విజయనగరం: ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను శనివారం ప్రారంభించారు. దీనికి సంబంధించిన గోడ పత్రికలను, కరపత్రాలను తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖల ఆదేశాల మేరకు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు రహదార భద్రతా మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రహదారి భద్రతా నియమాల పట్ల విస్తృత అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను కొంతవరకు నివారించవచ్చునని సూచించారు. దీనిటి భాగంగా వివిధ వర్గాల వారికి, యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా ఉప రవాణాశాఖ కమిషనర్ జి.ఆర్.రవీంద్రనాథ్ మాట్లాడుతూ, మాసోత్సవాల షెడ్యూల్‌ను వివరించారు. ప్రతీఏటా దేశంలో సుమారు నాలుగున్నర లక్షల రోడ్డు ప్రమాదాలు, లక్షా, 50వేల రహదారి మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఇవి దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని చెప్పారు. అలాగే ఎంతోమంది కుటుంబ యజమానులు, యువకులు అర్థాంతరంగా మరణిస్తుండటం వల్ల ఆయా కుటుంబాలు రోడ్డున పడటమే కాకుండా, వారికి తీరని శోకాన్ని మిగులుస్తున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ప్రతీఏటా రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించి, అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఎవి రమణ, యు.దుర్గా ప్రసాద్, కె.రవిశంకర్ ప్రసాద్, సహాయ మోటార్ ఇన్‌స్పెక్టర్లు వి.శ్రావ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

25 నుంచి చెస్ టోర్నమెంట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 28 వరకు శ్రీచెస్ అకాడమీ రెండవ ఫిడే రేటింగ్ గల ఓపెన్ చెస్ టోర్నమెంట్-2024 నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వాహకులు శనివారం మీడియాతో మాట్లాడుతూ నాలుగు లక్షల రూపాయల నగదు బహుమతి ఛైతలకు బహుకరిస్తామని తెలిపారు. విశాఖపట్నం ఎంవీపీ కాలనీ ఎస్ 3 ఎరీనాలో నిర్వహించే ఈ టోర్నమెంట్‌లో వయస్సుతో సంబంధం లేకుండా అందరూ పాల్గొనవచ్చని తెలిపారు. అనక్కి కలిగిన క్రీడాకారులు ఈ నెల 23 లోపుగా 9989971232 / 9849371760 నెంబర్లలో సంప్రదించి తమ వివరాలు నమోదు చేసుకోవాలని టోర్నమెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.బాబురావు కోరారు.

గ్రీన్ టీతో వచ్చే అనారోగ్య సమస్యలు

గ్రీన్ టీ అంటేనే సహజంగా లభించే ఒక దివ్యమైన ఔషధం అనే పేరు ఉంది. చాలా మందిలోనూ ఇలాంటి భావనే ఉంటుంది. కానీ గ్రీన్ టీతో కూడా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి అనే విషయం తెలిస్తే షాక్ అవుతారు. ఎందుకంటే గ్రీన్ టీతో వచ్చే లాభాలే తెలుసు కానీ గ్రీన్ టీ కూడా హాని చేస్తుంది అనే విషయం చాలా మందికి తెలియదు. ఏంటీ, కొలెస్ట్రాల్ కరిగించి, అధిక బరువు తగ్గించి ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే గ్రీన్ టీతో కూడా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా అని ఆశ్చర్యపోతున్నారా ? ఔను మీరు చదివింది నిజమే. ఇంకేక్ సైడ్ ఎఫెక్ట్స్ ఏంటివి అనేవి తెలియాలంటే మనం మరిన్ని వివరాలోకి వెళ్లాల్సిందే.

చాలామందిలో గ్రీన్ టీ ఆరోగ్యానికి మంచిది అనే భావన ఉంటుంది కనుక దీనిని ఎంత ఎక్కువ తీసుకుంటే ఆరోగ్యానికి అంత మంచిది అనే అపోహ కూడా ఉంటుంది. కానీ వాస్తవానికి గ్రీన్ టీ మోతాదుకు మించి కప్పులకు కప్పులు తాగితే లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయి. అది ఆరోగ్యానికి మేలు కంటే చేసే చేదే ఎక్కువ.

భాళీ కడుపుతో గ్రీన్ టీ తాగితే కొంతమందికి కడుపులో మంట రావడంతో పాటు అది అసిడిటి సమస్యకు దారి తీసే ప్రమాదం లేకపోలేదు. గ్రీన్ టీలో ఉండే కంటెంట్స్ శరీరంలో ఐరన్, క్యాల్షియం వంటి ఇతర పోషకాలను గ్రహించడంలో అడ్డుపడతాయి. ఫలితంగా ఎముకలు బలహీనపడే ప్రమాదం లేకపోలేదు.

గ్రీన్ టీని ఎక్కువగా తీసుకోవడం వల్ల అది శరీరంలో ఐరన్ సంగ్రహించే ప్రక్రియను అడ్డుకుంటుంది. ఇది క్రమక్రమంగా ఐరన్ లోపానికి దారి తీస్తుంది. గ్రీన్ టీలోనూ కెఫైన్ ఉంటుంది. రోజులో ఎక్కువసార్లు గ్రీన్ టీ సేవించడం వల్ల శరీరంలో కెఫైన్ కంటెంట్ ఎక్కువై అది తల నొప్పికి దారితీస్తుంది.

గ్రీన్ టీని అధిక మోతాదులో సేవించడం వల్ల నిద్రలేమి సమస్యకు దారితీస్తుంది అని హెల్త్ కేర్ ఎక్సపర్ట్స్ చెబుతున్నారు. గ్రీన్ టీని అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల శరీరంలో అధిక మొత్తంలో చేరే కెఫైన్ మీ మెదడుకు రక్తం సరఫరా కాకుండా అడ్డుకుంటుంది. ఫలితంగా మోషన్ సిక్నెస్ అనే అనారోగ్య సమస్య తలెత్తుతుంది.

గ్రీన్ టీలో టానిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది ఎక్కువ మొత్తంలో తీసుకుంటే కళ్ల తిరగడం లేదా వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. గ్రీన్ టీని ఎక్కువగా సేవిస్తే అది మీ కాలేయంపై దుష్ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. గ్రీన్ టీ అధికంగా సేవించే వారిలో లివర్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

రోజ్ వాటర్ తో మీ ముఖాన్ని మెరిపించండిలా..!

రోజ్ వాటర్ గురించి అందరికీ తెలుసు. ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. బ్యూటీని పెంచే ప్రొడక్ట్స్‌లో ఇది కూడా ఒకటి. ఫేసిన్ సాఫ్ట్‌గా, మురికి లేకుండా చేస్తుంది. రోజ్ వాటర్‌తో చర్మ సౌందర్యం పెంచుకోవచ్చని అందరికీ తెలుసు కానీ దీన్ని ఎలా వాడాలో, ఎలా వాడితే మంచి రిజల్ట్ ఉంటాయో చాలా మందికి తెలీవు. రోజ్ వాటర్‌ని కూడా రోజూ వాడొచ్చు. దీంతో ఎలాంటి నష్టాలు, సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే కొన్ని కెమికల్స్ కలిపిన రోజ్ వాటర్స్ కూడా మార్కెట్లో దొరుకుతాయి. ఈ విషయంలో మాత్రం చాలా జాగ్రత్తలు వహించాలి.

రోజ్ వాటర్‌ని డైలీ వాడితే మీ ముఖం ఫ్రెష్‌గా, క్లీన్‌గా, సీట్‌గా ఉంటుంది. ఇన్ ఫెక్షన్స్ రాకుండా దూరమవుతాయి. వృద్ధాప్య లక్షణాలు దూరమవుతాయి. చర్మం కూడా హైడ్రేట్ అవుతుంది. రోజ్ వాటర్‌ని కేవలం ముఖానికి మాత్రమే కాదు. ఫేసిన్ కూడా వాడొచ్చు. ముడతలు రాకుండా, చర్మం పొడిబారకుండా ఉంటుంది. **చర్మాన్ని యవ్వనంగా చేస్తుంది:** రోజ్ వాటర్ చర్మాన్ని యంగ్‌గా చేయడంలో బాగా వర్క్ చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి కాబట్టి స్కిన్‌ని ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడుతుంది. అలాగే కొల్లాజెన్ ను ఉత్పత్తి చేస్తుంది. మచ్చలు, ముడతలు తగ్గి స్కిన్ టోన్ మారుతుంది.

ఎలా వాడితే బెనిఫిట్: రోజ్ వాటర్‌ని టోనర్ లాగా వాడవచ్చు. అలాగే మేకప్ రిమూవర్‌గా యూజ్ చేయవచ్చు. రోజ్ వాటర్ తో మేకప్ ఈజీగా వచ్చేస్తుంది. స్కిన్ కూడా మాయిశ్చరైజ్‌గా ఉంటుంది. గులాబీ నీళ్లను తరచూ క్రమం తప్పకుండా వాడితే ఇన్‌ఫెక్షన్స్ రాకుండా చేస్తుంది.

రోజ్ వాటర్ నకిలీదని ఎలా గుర్తించాలి: రోజ్ వాటర్‌లో కూడా చాలా నకిలీవి తయారవుతున్నాయి. వీటిని చూడగానే కనిపెట్టవచ్చు. రంగు, వాసన కాస్తా వేరేలా ఉంటాయి. రోజ్ వాటర్ ఫ్లవర్ స్మెల్‌లో కాకుండా సెంట్ స్మెల్‌లో వస్తే ఇది నకిలీదని ఈజీగా గుర్తిం చవచ్చు. అలాగే నకిలీ రోజ్ వాటర్ యూజ్ చేయగానే స్కిన్ పై దురద వస్తుంది. స్వచమైన రోజ్ వాటర్ ఎప్పుడూ దురద, అలర్జీ సమస్యల్ని కలిగించదు.

ఈ డయాబెటీస్‌ని తరిమేసే పౌడర్ ప్రేగులను కూడా శుభ్ర పరుస్తుంది

ప్రస్తుతం ఇప్పుడు అందర్నీ వేధించే సమస్య డయాబెటీస్. మారిన ఆహారపు అలవాట్లు, జీవన విధానం కారణంగా చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ దీని బారిన పడుతున్నారు. చిన్న వయసులోనే మధు మేహం సమస్యతో ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టి మరీ ట్రీట్మెంట్లు తీసుకుంటున్నారు. ట్రీట్మెంట్ తీసుకుని ఎంత కంట్రోల్ లో ఉన్నా కూడా రోజు రోజుకూ ఈ వ్యాధి తీవ్రతరం అవుతూనే ఉంటుంది. దీంతో నచ్చిన ఆహారం తినలేక నోరు కట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే డయాబెటీస్‌ను కంట్రోల్ లోకి తీసుకొచ్చే ఎన్నో రకాల పుడ్స్ గురించి, డ్రింక్స్ గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు మొత్తానికి డయాబెటీస్ ను తరిమేసే మంచి దివ్యౌషధం గురించి తెలుసుకోబోతున్నాం.

స్టీవియా ఆకులు: చాలా మందికి వీటి గురించి తెలిసి. ఈ ఆకులు తియ్యగా ఉంటాయి. ఈ ఆకుల పొడి మనకు ఎక్కడైనా లభిస్తుంది. మధుమేహం ఉన్న వారు చక్కెరకు బదులుగా దీన్ని వాడుకోవచ్చు. అలాగే డయాబెటీస్‌ను కొద్ది రోజుల్లోనే కంట్రోల్‌లోకి తీసుకొస్తుంది. క్రమం తప్పకుండా ఈ ఆకుల పొడిని వాడితే షుగరన్న పూర్తిగా నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. డయాబెటీస్ ఉన్న వారికి ఇది బెస్ట్ అని చెప్పవచ్చు. ఎందుకంటే తీపి తినలేమని బాధపడుతూ ఉంటారు. అలాంటి వారు ఈ పొడిని ఉపయోగించి స్వీట్లు కూడా తయారు చేసుకోవచ్చు.

పంచదార, బెల్లం వంటి వాటికి బదులు ఈ స్టీవియా ఆకుల పొడిని వాడుకోవచ్చు. టీ, కాఫీ, జ్యూస్‌లు, టిఫిన్స్‌లోకి, లస్సీ, వేడి వేడి పదార్థాల్లోకి ఇలా ఈ ఆకుల పొడిని తీసుకోవచ్చు. స్టీవియా ఆకుల్లో క్యారలీలు, ప్రొటీన్, ఫైబర్, ఫ్యాట్ వంటి పోషకాలు ఉండవు. కాబట్టి ఈ ఆకులను హ్యాపీగా జీర్ణం అవుతుంది. ఇంకా ఈ పొడితో మరి కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి.

ఈ పొడిని వాడటం వల్ల షుగర్ మాత్రమే కాకుండా అస్థమా, శ్లేష్మాలు, దగ్గు, పిల్లికూతలు వంటి వాటిని కూడా తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బ్లడ్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ల బారిన పడకుండా ఉండొచ్చు. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

జీడిపప్పుని అలా అస్సలు తినొద్దు

స్వీట్స్‌లో ఎక్కువగా వాడే జీడిపప్పు ఎక్కువగా తింటారు. అదే విధంగా. జీడిపప్పు తోపే చాలా కాజు కట్లు కూడా చేస్తారు. అదే విధంగా, చాలా కాజు బిర్యానీ, కాజు పనీర్ వంటి ఎన్నో వంటలు చేస్తారు. అయితే, దీనిని ఎలా తినాలి. ఎప్పుడు తినాలి. ఎంత మోతాదులో తినాలో తెలియకపోతే చాలా సమస్యలు వస్తాయి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి.

జీడిపప్పు : జీడిపప్పులో రిచ్ ఫైబర్ ఉంటుంది. అదే విధంగా, గుండెకి మేలు చేసే ఫ్యాట్స్, కాపర్, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి బ్రెయిన్ హెల్త్‌ని మెరుగ్గా చేయడమే కాకుండా, ఇమ్యూనిటీని పెంచి బోన్ హెల్త్‌ని కాపాడుతుంది.

ఫ్రై చేయడం : సాధారణంగా ఫ్రై చేయడం అన్ హెల్తీ ఆంటారు కానీ, వీటిని ఇలా ఫ్రై చేసే అందులో ట్యాక్సిన్స్ దూరమవుతాయి. కాల్చినవి జీడిపప్పు మంచివే. వాటిని అలానే తినాలి. అయితే, వీటిని నీటిలో నానబెట్టి కూడా తినొచ్చు. అప్పుడే ఆ పోషకాలు అందుతాయి.

ట్యాక్సిన్స్ కూడా : అదే విధంగా పెంకులో ఉన్న జీడిపప్పులని కాల్చి లేదా ఎండబెట్టి జీడిపప్పులని తీసుకొస్తారు. దీనిని కాల్చినప్పుడు టాక్సిన్స్ కూడా దూరమవుతాయి. అందుకే వీటిని ఇలా ప్రాసెస్ చేయడం మంచిది. ప్రాసెస్ చేసిన జీడిపప్పులు మంచివి.

అలర్జీ : అన్ని ఫుడ్స్ అందరికీ పడవు. కొంతమందికి అలర్జీ సమస్యలు వస్తాయి. అదే విధంగా వాపు, ఎన్నో సమస్యలు వస్తాయి. ముఖ్యంగా, నట్ అలర్జీ ఉన్న వారు పచ్చి జీడిపప్పులు తింటే ఫుడ్ అలర్జీ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, కొన్ని తినగానే ఏమైనా సమస్యలొస్తే వాటిని తినడం ఆపేయడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. అదే విధంగా వీటిని ఎక్కువగా తీసుకోవడం కూడా మంచిది కాదు.

అలా ఫ్రై చేయొద్దు : అయితే, చాలా మంది జీడిపప్పులు ప్రాసెస్ అయ్యాక వాటిని నూనెలో వేసి కారం, ఉప్పు చల్లి మసాలా కాజులా తింటారు. ఇలా ఫ్రై చేసే ప్రాసెస్‌లో అందులోని పోషకాలన్నీ దూరమవుతాయి. కాబట్టి, అలా అస్సలు చేయొద్దని గుర్తుపెట్టుకోండి. అదే విధంగా, మంచివి కదా అని ఎక్కువగా తినకపోవడమే ఆరోగ్యకరమని గుర్తుపెట్టుకోండి.

పళ్లు ఎందుకు పుచ్చిపోతాయి?

చాలా మందికి పళ్లు పుచ్చి పోతుంటాయి. మరి కొందరికి చిగుళ్లు ఎరుపు వాచిపోతూ ఉంటాయి. సరైన ఆహారం తినకపోవడమే ఈ లక్షణాలకు కారణమని వైద్యులతో పాటు పౌష్టికాహార నిపుణులు చెబుతుంటారు. పళ్లు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాలంటే ఎలాంటి ఆహారం తినాలో వారు చూసిస్తున్నారు.

కూరగాయలు, పళ్లలో ఫైబర్ ఉంటుంది. ఇది పళ్లపై ఉన్న బ్యాక్టీరియాను, పాచిని తొలగించటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉదాహరణకు యాపిల్స్‌లో ఉండే మాలిక్ యాసిడ్ - పళ్లపై పారను శుభ్రం చేస్తుంది. అంతేకాకుండా వీటిలో ఉండే విటమిన్లు ఇతర పోషక పదార్థాలు పళ్లను, చిగుళ్లను బలోపేతం చేస్తాయి.

పాలు, పెరుగు, చీజ్ వంటి పదార్థాల్లో కాల్షియం, ఫాస్పరస్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బలమైన పళ్లకు, చిగుళ్లకు మేలు చేస్తాయి. చేపల్లో ఓమెగా ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి చిగుళ్ల అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతూ ఉంటాయి.

డ్రై ఫ్రూట్స్‌లో ఫైబర్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. వీటిలో ఉండే పాడుకుండా ఉపయోగిస్తాయి. అంతేకాకుండా ఇవి పళ్లపై బ్యాక్టీరియా చేరకుండా కాపాడతాయి. ప్రతి రోజు ఆహారం తిన్న తర్వాత కొన్ని పదార్థాలు నోటిలో ఉండిపోతాయి. వీటిని వెంటనే శుభ్రం చేసుకోపోతే రకరకాల సమస్యలు ఏర్పడతాయి. దీనితో పాటుగా తరచూ నీటిని తాగుతూ ఉంటే నోటిలో లాలాజలం ఎక్కువగా ఊరుతుంది. ఇవి నోటిని శుభ్రం చేయటంలో కీలక పాత్ర పోషిస్తుంది.

చూయింగ్ గమ్‌ను తినటం వల్ల కూడా లాలాజలం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. అయితే చ్యూయింగ్ గమ్‌లో చక్కెర ఉంటుంది. అందువల్ల సుగర్ ఫ్రీ చ్యూయింగ్ గమ్‌ను తినటం మంచిదని అభిప్రాయపడుతున్నారు.

పరగడపున ఈ నీటిని తాగితే బరువు తగ్గడమే కాదు మరెన్నో లాభాలు

సోంపు, యాలకులు ఇవి రెండు కూడా వేర్వేరుగా ప్రత్యేక గుణాలు కలిగి ఉన్నాయి. సాధారణంగా పుడ్ తిన్నాక చాలా మంది వీటిని తీసుకుంటారు. దీని వల్ల జీర్ణ సమస్యలతో పాటు నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. అయితే, వీటిని వాడడం వల్ల మరిన్ని సమస్యలు కూడా దూరమవుతాయట. అవేంటో తెలుసుకోండి.

సోంపులోని పోషకాలు : సోంపులో ఫైబర్, ప్రొటీన్, కార్బొహైడ్రేట్స్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్‌లు ఉంటాయి. ఇవన్నీ కూడా శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా వీటిని తీసుకోవడం మంచిది.

యాలకుల్లోని గుణాలు : యాలకుల్లో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియంలు ఉంటాయి. వీటితో పాటు విటమిన్స్, రైబోఫ్లేవిన్, నియాసిన్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అందుకే వీటిని ఎన్నో ఔషధాల తయారీలోని వాడుతున్నారు.

జీర్ణక్రియ : ఈ టీ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా మారుతుంది. దీనిని తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయి. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. ఈ టీని తాగితే పేగు కదలికలు మెరుగవుతాయి. ఈ టీని రోజూ ఉదయం పరగడపున తాగితే మలబద్ధకం, అసిడిటీ, అజీర్ణం సమస్యలు తగ్గుతాయి.

పీరియడ్స్ ప్రాబ్లమ్స్ : కొంతమంది మహిళల్లో ఇరెగ్యులర్ పీరియడ్స్ సమస్య ఉంటుంది. అలాంటి వారు ఈ యాలకులు, సోంపుతో తయారైన టీని తీసుకుంటే ఆ సమస్య చాలా వరకూ దూరమవుతుంది. ఇందులోని విటమిన్లు, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు సమస్యని తగ్గిస్తాయి. అంతేనా, పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పులు కూడా దూరమవుతాయి.

వాపు : సోంపు, యాలకుల టీ తాగడం వల్ల శరీరంలో వాపు సమస్య తగ్గుతుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. దీంతో బాడీలోని ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. ఈ టీని రోజూ ఉదయాన్నే భాళీ కడుపుతో తాగడం వల్ల ఆర్థరైటిస్, కీళ్ళ నొప్పులు, వాపు వంటి సమస్యలు దూరమవుతాయి.

సోంపు, యాలకుల టీ.. అయితే, ఈ రెండింటితో కలిపి టీ తయారు చేయొచ్చు. ఈ టీని భాళీ కడుపుతో తాగడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఈ టీలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతాయి. సీజనల్, ఇన్ఫెక్షన్ల కారణంగా వచ్చే సమస్యల్ని ఈ టీ దూరం చేస్తుంది.

బరువు తగ్గడం : ఎంతో మంది బరువు తగ్గాలని ట్రై చేస్తుంటారు. అలాంటి వారు ఉదయాన్నే ఈ టీని తాగితే అందులోని ఫైబర్, ఆక్సిడెంట్స్, బాడీలోని అదనపు కొవ్వుని తగ్గిస్తాయి. దీనిని రెగ్యులర్‌గా తాగితే జీవక్రియ పెరిగి బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

నల్ల యాలకులు తెలుసా..

యాలకులు అనగానే సాధారణంగా లేత ఆకు పచ్చ రంగులో ఉండే చిన్న యాలకుల గురించే చాలా మందికి తెలుసు. కానీ, ఇందులో పెద్ద యాలకులు ఉంటాయి. ఇవి కాస్తా నలుపు రంగులో ఉంటాయి. వీటిని తీసుకుంటే చాలా సమస్యలు దూరమవుతాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్, విటమిన్ సి, పొటాషియం, మొదలైన ముఖ్య పోషకాలు ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచివి.

కిడ్నీ సమస్యలు : చాలా మంది అనేక కారణాలతో కిడ్నీ సమస్యలతో బాధపడతారు. అలాంటి వారు రెగ్యులర్‌గా పెద్ద యాలకులని ఆహారంలో చేర్చుకుని తింటే, ఇవి బాడీ నుండి ట్యాక్సిన్స్ దూరం చేయడమే కాకుండా మూత్ర విసర్జనకి సంబంధించిన సమస్యల్ని కూడా దూరం చేస్తుంది.

నోటి బ్యాక్టీరియా : ఈ పెద్ద యాలకులు తీసుకుంటే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల నోటిలోని బ్యాక్టీరియా దూరమవుతుంది. చిగుళ్ళ ఇన్ఫెక్షన్, దంతాల ఇన్ఫెక్షన్ దూరమవుతుంది. నోటి దుర్వాసన తగ్గించడంలో కూడా చాలా బాగా పనిచేస్తుంది.

కడుపు సంబంధిత సమస్యలు : పెద్ద యాలకులని తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు కూడా దూరమవుతాయి. చాలా మందికి ఆకలి ఉండదు. అలాంటి సమస్యని దూరం చేయడంలో యాలకులు హెల్ప్ చేస్తాయి. ఈ యాలకులు తీసుకోవడం వల్ల కడుపులో గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల్ని దూరం చేస్తాయి. వీటిని తీసుకోవాలంటే పెద్ద యాలకులు తీసుకుంటే కడుపు ఉబ్బరం వంటి సమస్యలు దూరమవుతాయి.

రక్తప్రసరణ : పెద్ద యాలకుల్లో విటమిన్ సి, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ, రక్త ప్రసరణని మెరుగ్గా చేస్తాయి. ఇవి చర్మాన్ని అందంగా మార్చి మెరిసేలా చేస్తుంది.

గుండె ఆరోగ్యం : పెద్ద యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్ ఎంజైమ్స్ ఉంటాయి. ఇవి గుండె పనితీరుని మెరుగ్గా చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. గుండె కండరాల కణజాలంపై బాగా పనిచేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె సమస్యలు చాలా వరకూ తగ్గుతాయి.

ఆహారంలో పెరుగును ఎందుకు తినాలంటే?

చాలా మందికి పెరుగు అంటే ఏమాత్రం ఇష్టం ఉండదు. అనేక మంది దీన్ని ఆరగించేందుకు ఇష్టపడరు. అయితే, పెరుగు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఈ విషయాన్ని అనేక మంది న్యూట్రిషన్లతో పాటు వైద్యులు కూడా చెప్పారు. అసలు ఆహారంలో పెరుగు తీసుకోవడం వల్ల కలిగే లాభ నష్టాలు ఏంటో పరిశీలిద్దాం.

పెరుగులో మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఈ బ్యాక్టీరియా కడుపులోని యాసిడ్ స్థాయిలను నియంత్రిస్తూ ఉంటుంది. అందువల్ల ఆహారం తిన్న పెరుగు తినమంటారు. లేదా మజ్జిగ తాగమంటారు. కొందరికి కడుపునొప్పి తరచు వస్తూ ఉంటుంది. విరోచనాలు కూడా ఆవుతూ ఉంటాయి. దీనికి బిలోఫిలియా అనే బ్యాక్టీరియా కారణం. ఈ బ్యాక్టీరియాను ఎదుర్కోవటంలో పెరుగు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

పెరుగులో కాల్షియం, ఫాస్పరస్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పెరుగులో కొవ్వు ఎక్కువ ఉంటుందని దీని వల్ల గుండెకు ఇబ్బంది కలుగుతుందని కొందరు భావిస్తారు. కానీ పెరుగు మంచి కొలస్ట్రాల్‌ను పెంపొందించటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీనివల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువ ఉంటుంది. పెరుగులో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది. అందు వల్ల దీనిని తింటే శరీరంలో బ్లడ్ సుగర్ విలువలు తగ్గుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దీనిని తినవచ్చు.

తానా అధ్యక్షుడిగా నరేన్ కొడాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తానా తదుపరి అధ్యక్షుడిగా నరేన్ కొడాలి ఎన్నికయ్యారు. జనవరి 18న ప్రకటించిన ఫలితాల ప్రకారం అన్ని జాతీయ పదవులను నరేన్ టీమ్ చేజిక్కించుకుంది. అనూహ్య మలుపులతో రెండేళ్లపాటు కొనసాగిన 'తానా' ఎన్నికలు ఎట్టకేలకు ముగిశాయి. ఉత్కంఠగా సాగిన తానా ఎన్నికల్లో నరేన్ కొడాలి టీమ్ ఘన విజయం సాధించింది. తదుపరి తానా అధ్యక్షుడిగా వర్జీనియాకు చెందిన నరేన్ కొడాలి గెలుపొందారు. సుమారు మూడు వేల ఓట్ల అధిక్యంతో సతీష్ వేమూరిపై నరేన్ కొడాలి ఘన విజయం సాధించారు. బోర్డు డైరెక్టర్లుగా లావు శ్రీనివాస్, రవి పొట్లూరి, మల్లి వేమన గెలుపొందారు. సెక్రటరీగా రాజా కసుకుర్తి, కోశాధికారిగా భరత్ మద్దినేని, జాయింట్ సెక్రెటరీగా వెంకట్ కోగంటి, జాయింట్ కోశాధికారిగా సునీల్ పాంత్రా ఎన్నికయ్యారు. గత రెండేళ్లుగా ఒడుదొడుకుల నేపథ్యంలో ఒకసారి ఎన్నికలు రద్దయిన సంగతి తెలిసిందే. తాజా ఎన్నికలతో పూర్తిస్థాయిలో కార్యవర్గం ఏర్పడింది. ఈ విజయానికి తానా మునుపటి అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా బోర్డు అఫ్ డైరెక్టర్స్ డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, జాన్(జనార్దన్) నిమ్మలపూడి, శ్రీనివాస్ ఓరుగంటి, విద్యాధర్ గారపాటి, సతీష్ మేకా, రాజేష్ జంపాల, ఆర్.కె.చలసాని, శ్రీనివాస్ చెరుకూరి, దశరథ్ తలపనేని తదితరులు కృషి చేశారు.

కొత్త టీమ్‌కు అంజయ్య చౌదరి అభినందనలు :

ప్రతిష్టాత్మక తానా ఎన్నికల్లో ఘన విజయం సాధించిన "నరేన్ కొడాలి" టీంకు తానా తాజా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు శుభాకాంక్షలు తెలిపారు. నరేన్ కొడాలి టీంకు మద్దతు తెలుప వలసినదిగా దేనిన అభ్యర్థనను మన్నించిన అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సహృద్భావ వాతావరణంలో సామరస్యపూర్వకంగా జరిగిన ఈ ఎన్నికల్లోగెలిచిన వారు, పోటీ చేసిన వారు అందరం ఇక ముందు కూడా ఎప్పటి లాగే కలిసి మెలసి తానా ని అత్యున్నత శిఖరాన నిల్పుకునే విధంగా వ్యవహరిస్తూ "మన కోసం తానా.. తానా కోసం మనం" అని నినదిస్తూ విశ్వంలోని తెలుగు వారందరికీ సహాయపడే విధంగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.

విశాఖతో విడదీయరాని బంధం

తానా అధ్యక్షుడిగా ఎన్నికైన నరేన్ కొడాలికి విశాఖతో విడదీయరాని బంధం వుంది. నరేన్ తండ్రి బాబూ రావు కొడాలి ఆంధ్రా యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్సు హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. నరేన్ కొడాలి విశాఖలోని టింపనీ స్కూల్లోనూ, వెంకోజిపాలెం లోని విప్రో కాలేజిలో చదువుకున్నారు. తానా అధ్యక్షుడిగా నరేన్ కొడాలి గెలిచిన విషయం తెలుసుకొన్న బంధువులు, స్నేహితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బాడీ బిల్డింగ్ పోటీలో పతకం సాధించిన యువకుడిని అభినందించిన ఎమ్మెల్సీ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

ప్రపంచ క్రీడాకారుడుగా గుర్తింపు తెచ్చుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సౌత్ గోవాలో ఇటీవల జరిగిన ఐపిఎల్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన అరలోవ ప్రాంత వాసి కె. పవన్‌ను విశాఖ నగర జనసేన అధ్యక్షులు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ శివాజిపాలెం జనసేన క్యాంప్ కార్యాలయంలో శాలువా వేసి సన్మానించారు. క్రీడా రంగంలో విశాఖ ఖ్యాతిని ఇనుమడింప చేసిన పవన్‌ను అభినందించారు. త్వరలో దుబాయ్‌లో జరిగే పోటీల్లో పతకం సాధించి ప్రపంచ క్రీడాకారుడుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. తన వంతు సహకారం ఎల్లప్పుడూ వుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దలు తిప్పల రమణా రెడ్డి పాల్గొన్నారు.

తూర్పు కనుమలలో గిరిజన సాంస్కృతిక యాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తూర్పు కనుమలలోని గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ సంపదను ప్రపంచానికి తెలియజేసేందుకు జనవరి 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు గిరిజన సంస్కృతిక యాత్రను నిర్వహిస్తున్నట్టు వనవాసీ కళ్యాణ ఆశ్రమం యాత్ర ప్రముఖ్ ఉప్పేటి నాగేశ్వర రావు చెప్పారు. విజయనగరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంతో కలిసి ఆంధ్రప్రదేశ్ వనవాసీ కళ్యాణ ఆశ్రమం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని శనివారం విశాఖలో అన్నారు. యాత్ర సహ ప్రముఖ్ వలురౌతు మోహన్ రావు, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం ఆంధ్రప్రదేశ్ సంఘటన కార్యదర్శి విద్యాధర మహంతో, వనవాసి నగర ప్రముఖ్ అడ్డేపల్లి ఈశ్వర్‌లతో కలిసి ఆయన యాత్ర పోస్టర్ ను విడుదల చేశారు.

ఎంతో ఉన్నతమైన గిరిజన జీవన శైలి, సంస్కృతి సాటి ప్రపంచానికి ఆదర్శం అని, ఎన్నో అంశాలను గిరిజన నుంచి సాటి సమాజం నేర్చుకుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గిరిజన సంస్కృతి ద్వారానే తూర్పు కనుమలు సుసంపన్నం అయ్యాయని అన్నారు. గిరిజన సంప్రదాయాలు సంస్కృతి, కళలు వంటివి అంతరించిపోకుండా భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఆ లక్ష్యంతోనే యాత్రను చేపట్టామని వివరించారు. గిరిజనుల సాంప్రదాయక పరిజ్ఞానాన్ని వెలికితీసి దేశాభివృద్ధికి ఉపయోగపడేలా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గిరిజన ఆచార సంప్రదాయాలు, సంస్కృతి హక్కులకు కూడా ప్రమాదం పొంచి ఉందని వీటిని రక్షించాల్సిన అవసరాన్ని ఈ యాత్ర గుర్తు చేస్తున్నదని అన్నారు.

జనవరి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు జైపూర్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర కోరాపుట్, పెద్దబయలు, అరకు లోయ, హుకుంపేట, పాడేరు మినుమములూరు, వంట్లమామిడి కోనం, ఎస్.కోట, విజయ నగరం అనందపురం, సింహాచలం మీదుగా నాలుగో తేదీన విశాఖ చేరుకుంటుందని చెప్పారు. ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ఆంధ్రా విశ్వవిద్యాలయం కన్వెన్షన్ హాలులో ముగింపు సభ జరుగుతుందని చెప్పారు. గిరిజనుల మూలికా వైద్యం, గీతం, సాహిత్యం, నాట్యం విలువిద్య, కొండలు ఎక్కటం, చెట్లు ఎక్కడం వంటివాటిని సాటి సమాజానికి నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గిరిజనులు ప్రకృతి ఆరాధకులని పర్యావరణ పరిరక్షణకు పాటుపడి జీవన వైవిధ్యాన్ని కాపాడారని గుర్తు చేశారు. ఒడిస్సాలోని నందపురం, జయపూర్‌లను పాలించిన గిరిజన రాజులు ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపనలో, విశాఖ అభివృద్ధిలో కీలకపాత్ర వహించారని ఆ విషయాలను కూడా యాత్ర బహిరంగ పరుస్తుందని చెప్పారు. తూర్పు కనుమల గిరిజనుల వైభవాన్ని, సాహసాన్ని ఈ యాత్ర చాటిచెప్పనుందని అన్నారు.

ఆదారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆదారి ఆనంద్ కుమార్‌కు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం అమె 52 వార్డు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆదారి అనందకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల బొకే అందించారు.

అనంతరం డిప్యూటీ మేయర్‌తో కలిసి బర్త్డే కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ ఆనంద్ కుమార్ ఇటువంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటూ, రాజకీయంగా ఆయన ఎన్నో ఉన్నత పదవులలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

బైజుస్ ఆందోళనలో పాల్గొన్న ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులకు బెయిల్ మంజూరు

ఆరిలోవ సెంట్రల్ జైలు వద్ద విడుదలైన నాయకులకు సీపీఐ శ్రేణుల సాదర స్వాగతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జనవరి 3వ తేదీన విశాఖ ద్వారకానగర్ బైజుస్ ట్యూషన్ సెంటర్ ఆందోళనలో పాల్గొన్న విద్యార్థి యువజన నాయకులపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులపై రిమైండ్ ఖైదీలుగా జైలు శిళ్ళిన ఐదుగురు కె అత్యుతరావు, యు నాగరాజు, వై.రాంబాబు, వై.సాయి కుమార్, జి.ఎల్లయ్యలు శనివారం బెయిల్ పై విడుదల అయ్యారు. సీపీఐ, విద్యార్థి, యువజన, మత్యకార, మహిళా సంఘాల నేతలు శనివారం జైల్ వద్దకు చేరుకొని వారికి సాదర స్వాగతం పలికారు. ఉద్యమాల్లో అరెస్టు అయ్యి జైలుకెళ్లడం వామపక్ష, ప్రజా సంఘాల నేతలకు కొత్తేమీ కాదని, అక్రమాలపై ప్రశ్నిస్తే అరెస్టు చేసి జైలుకు తరలించడం దుర్మార్గపు చర్యగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు ఆరోపించారు. విద్యార్థి, యువజన ,మహిళా ప్రజాసంఘాల నేతల ఉద్యమాలకు సీపీఐ సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ముమ్ముందు బైజుస్ అక్రమాలపై ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఏపి ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా ట్యాబ్‌లను పంపిణీ చేయడానికి 3500 కోట్ల రూపాయలు బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకున్నదని, విద్యార్థులకు తరగతులు అర్థం కానప్పుడు డౌట్స్ క్లారిఫై చేసుకోవడానికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పాఠాలు అర్థం చేసుకోవడానికి బైజూస్ ట్యూషన్ పాయింట్స్ వెలిశాయని, ప్రతి విద్యార్థి దగ్గర నుండి 15వేల రూపాయలు కట్టించుకొని అడ్మిషన్ చేసుకున్న సందర్భంలో ఎవరైనా ఒక నెల తర్వాత తరగతులు వద్దనుకుంటే వాళ్ల ఫీజులు మొత్తం వాపసు చేస్తామని బైజూస్ ప్రతినిధులు తల్లిదండ్రులకు చెప్పి వివిధ ప్రైవేటు సంస్థల నుంచి ఫైనాన్స్ ఇప్పించారని, వార్షిక ఫీజు ఒకేసారి 60000 రూపాయలు ఫీజులు చెల్లించ లేనప్పుడు బజాజ్ ఫైనాన్స్ ద్వారా ఇఎంఐ రూపంలో ప్రతినెల 5000 నుండి 6000 రూపాయలు వరకు సౌకర్యం కల్పించిందని తీరా తరగతులు అర్థం కావడం లేదు తాము చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని అడిగితే సరైన స్పందన రాకపోవడం పరిపాటి అయ్యిందని పైగా ఫైనాన్స్ కంపెనీ ల వేధింపులు కూడా అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు మాట్లాడుతూ బైజూస్ అనేది దేశంలో దివాలా తీసిన సంస్థ అని, ఇప్పటికే బైజూస్ మీద మనీ లాండరింగ్ కేసులు కూడా నమోదు అయి ఉన్నాయని, 9200 కోట్ల రూపాయలు ఇతర దేశాలకి మనీలాండరింగ్ అయ్యిందని అటువంటి సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం చాలా దుర్మార్గం అని ఆరోపించారు. ట్యాబుల పేరుతో కోట్లాది రూపాయలు ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నది ఈ విధానం సరైంది కాదని బైజూస్ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించిన విద్యార్థి, యువజన నేతలపై కేసులు పెట్టి జైలులో పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గపు చర్యగా పేర్కొంటూ ముమ్ముందు తమ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, కసిరెడ్డి సత్యనారాయణ, ఎస్.కె. రెహమాన్, ఆర్.శ్రీనివాసరావు, పి. చంద్ర శేఖర్, ఎం.మన్మథరావు, సి.ఎన్. క్షేత్రపాల్, మత్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.నాగభూషణం, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కె.వనజాక్షి, ఎం.డి బేగం, ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీను, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బి.చిరంజీవి పలువురు పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'టీడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ' ఇంటింటి ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 81 వార్డులో తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం దిబ్బపీధి సంతోషమాత కోవెల ప్రాంతంలో ఇంటింట ప్రచారాన్ని నిర్ధయించి మినీ మేనిఫెస్టోలోని తల్లికి వందనం చదువుకున్న పిల్లలకు 15,000 చేలు, ఆడబిడ్డ నిధి 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు నెలకు 15000 చేలు చొప్పున ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా, మహిళలకు ఆర్టీసీ బస్సులో జిల్లాలో అన్ని ప్రాంతాలకు ఉచితంగా ప్రయాణం చేయడానికి, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ అనే అరు గ్యారెంటీ ల మీద కుటుంబ సభ్యులలో ఈ పథకాలు పర్తించే వారందరికీ కూడా తెలుగుదేశం పార్టీ తరపున గ్యారెంటీ బాండ్ ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాడి వాసు పిలా రమణారావు మల్ల రామకృష్ణ దాడి శ్రీ దేవి కొణతాల లక్ష్మి దాడి లక్ష్మి దాడి భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన మాజీ మంత్రి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడల పోటీలను ప్రారంభం చేశారు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలలో భాగంగా మంచి ప్రతిభ కనబరిచి ఆటగాళ్ళు మన నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయిలో టీమ్‌లు ఆడాలని కోరుకుంటున్నాను అని ఆకాంక్షించారు అవంతి.

కార్యక్రమంలో భాగంగా మండల వార్డు స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి ఆటలు పోటీలకు ఎంపికైన టీమ్‌లకు శుభాకాంక్షలు తెలిపి వారికి క్రీడా కిట్‌లను అవంతి చేతులు మీదుగా అందివ్వడం జరిగింది.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ మండల స్థాయిలో, వార్డు స్థాయిలో జరిగిన క్రీడలలో గెలుపొందిన ఈ టీమ్‌లు ఇప్పుడు నియోజకవర్గం స్థాయిలో ఆడి అందులో ఎన్నిక కాబడిన టీమ్‌లు జిల్లా స్థాయిలో ఆడుతారని మన నియోజకవర్గం నుంచి కూడా రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడాలని కోరుకుంటున్నాను అని, క్రీడలు అనేవి పలు ప్రాంతాల మధ్య విభిన్న మనస్తత్వాలు కలిగిన క్రీడాకారుల మధ్య మంచి స్నేహ బంధాలను పెంపొందిస్తాయని, ఆటలో గెలుపు ఓటములు సహజం. ఓడిన వారు బాగా లేదు అనే భావన పక్కన పెట్టి ఓటమి రాబోయే గెలుపుకు నాందిగా భావించాలని, అలాగే క్రీడాకారులకు గెలుపు కంటే అతి ప్రాముఖ్యమైనది క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తిని మైదానంలో కనపరచడం అనేది మరవకూడదని హితవు పలికారు. ప్రతిభా పంతులైన క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ను గుర్తించి వారిని పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రీడలకు నిధులు మంజూరు చేసి క్రీడలకు పెద్దపీట వేసారని, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులను విద్యతో పాటు పాఠశాల దశ నుంచే క్రీడల వైపు మక్కువ చూపేలా ప్రోత్సాహించి వారిలో ఉన్న ప్రతిభకు సరైన గుర్తింపు వచ్చేలా చేయాలని, ఈరోజు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలిలో అండర్ జిల్లాల ఫుట్ బాల్ టోర్నమెంట్ జరగడం చాలా సంతోషం గా ఉందని, నియోజకవర్గం స్థాయిలో జరుగుతున్న ఈ పోటీలకు వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి ఎలాంటి లోటు రానీయకుండా చూడాలని ఆర్గనైజేషన్ వారికి ఆదేశాలు జారీ చేస్తూ గెలుపు ఓటములకు అనుగుణంగా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ని కనపరచాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో - ప్రభుత్వ అధికారులు - జీవియంసి 1,2,3,4 వార్డు వైసిపి శ్రేణులు - మూడు మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు - ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు - కార్యకర్తలు - నియోజ కవర్గ స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు.

సామాజిక భవన నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యంగా జివిఎంసి నిత్యం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పాత అరిలోవ బాలాజీ నగర్‌లో రూ.15 లక్షల వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమని, విశాఖను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రధాన ధ్యేయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధనకు నగరంలో ప్రతి వార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఇప్పటికే వార్డులలో ప్రజలకు అవసరమయ్యే అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే రూ.15 లక్షల వ్యయంతో నేడు బాలాజీ నగర్‌లో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. సంభందిత పనులు వెంటనే మొదలుపెట్టి నిర్ణీత సమయానికే సామాజిక భవనం నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్ ను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అరిలోవ ప్రాంతం క్రొత్తగా రూపాంతం చెందిందని, అరిలోవలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగినదని తెలిపారు. అరిలోవ ప్రాంతంలో నివసిస్తున్న అధిక శాతం ప్రజలు పేద వారేనని, వారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించే దిశగా వైయస్సార్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టి అమలు చేయడం జరిగినదని మేయర్ తెలిపారు.

జివిఎంసి 2వ జోన్‌లో బహిరంగ వేలము

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2వ జోన్ (మధురవాడ) పరిధిలోని దిగువ పేర్కొన్న గుత్తలను అశీలు వసూలు చేయుటకు, గుత్తకు ఇచ్చేందుకు గాను తేది 24.01.2024 ఉ.గం.11.00 లకు 2వ జోన్ మధురవాడ కార్యాలయం నందు కమీషనరు వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడుతుందని 2వ జోన్ జోనల్ కమీషనరు కె.కనకమహాలక్ష్మి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ముఖ్యంగా మధురవాడలోని రోజువారి మార్కెట్, శనివారపు సంత అశీలు వసూలు, ముడసర్లోవ పార్కు ప్రవేశ రుసుము, ముడసర్లోవ పార్కు వద్ద వాహనాల పార్కింగ్ రుసుము, ముడసర్లోవ పార్కు నందు క్యాంటీన్ నిర్వహణ, మధురవాడ జోన్ నందు మిధిలాపురి పుడాకాలనీ, ముడసర్లోవ వద్ద గల మామిడి, కొబ్బరి చెట్ల ఫలసాయము, పీవీ నరసింహారావు కళ్యాణమండపం, అరిలోవ ఆఖరి బస్ స్టాప్ కళ్యాణమండపం, మారికవలసలోని ఆర్‌జెకె కళ్యాణ మండపం మొదలైన వాటికి వేలంపాట నిర్వహించబడును.

కావున ఆసక్తి గల వ్యక్తులు లేదా సంస్థలు సదరు బహిరంగ వేలం నందు సంబంధిత ధృవ పత్రాలతో పాల్గొన వలసినదిగా తెలియజేయడమైనదని ఆమె తెలిపారు. పూర్తి వివరాల కొరకు 2వ జోన్ నందు కార్యాలయ పని వేళలలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమీషనరు తెలిపారు.

ఈనెల 22న రెడ్డి వారి తీర్థం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో ఈనెల 22 సోమవారం రెడ్డి వారి గుండాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటి ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలియజేసారు. అదే రోజు మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమంతో పాటు సాయంత్రము అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి తీర్థ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటి వారు కోరారు.

ఎన్ఎంయుఎ ఆధ్వర్యంలో గాంధి విగ్రహం వద్ద మూడో రోజు రిలే నిరాహారదీక్షలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ జిల్లా కార్మికులతో ఎన్ఎంయుఎ ఆధ్వర్యంలో "మూడో రోజు రిలే నిరాహారదీక్షలు" శిబిరాన్ని రాష్ట్ర కార్యదర్శి పి.వి.యం.రాజు ప్రారంభించారు. శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా నందు దీర్ఘ కాలికంగా ఉన్న సమస్యలు పరిష్కారం కోరుతూ ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ విశాఖ జిల్లా కమిటి అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా కాన్సిలింగ్ పేరిట చార్జులు వేయాలని సీనియారిటీకి న్యాయం చేయాలని డ్రైవర్స్ ఎక్కువ శాతం 5,6 తరగతులు చదువు కున్న వాళ్ళే ఉన్నారని వారికి డిజిటల్ చార్జులపై అవగాహన లేదని సీనియారిటీ ప్రకారం పిలిచి చార్జు వెయ్యడానికి నిరాకరించడం అన్యాయని అన్నారు. వారు కోరుకున్న చార్జ్ చేయడం ద్వారా ఆ రూట్లో ప్రయాణికులతో ఉన్న సత్సంబాల మేరకు ఎర్నింగ్స్ పెరగడమే కాకుండా నచ్చిన కండక్టర్లు డ్రైవర్స్ ఒకే మాటపై ఒకే రూట్ పెట్టుకోవడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని అన్నారు

1/2019 సర్కులర్ అమలు చేయాలని, ఎఎఎస్‌లు ఇవ్వాలని, అన్ని కేటగిరి ఖాళీలు భర్తీ చేయాలని, వెహికల్ కండిషన్ మెరుగు పర్చాలని, స్పెర్స్ & టూల్స్ ఇవ్వాలని, బలవంతంగా డ్రైవర్లకు టిమ్ ఇచ్చే విధానం విడనాడాలని, అనారోగ్యంతో సిక్ అయిన వారికి జీతాలు ఇవ్వాలని, విద్యార్థులకు, ప్రజలకు సరిపడా బస్సులు వేయకపోగా ఉన్న బస్సులను రద్దు చేయడం ఆపాలని, అక్రమ ట్రాన్స్ఫర్‌లను నిలుపుదల చేయాలని, బస్సులకు సరిపడా రన్నింగ్ టైమ్ ఇవ్వాలని ఈ రిలే నిరాహార దీక్షల ముఖ్య ఉద్దేశం.

ఈ కార్యక్రమానికి గాజువాక కార్యదర్శి శంకరరావు, డివిజనల్ సెక్రటరీ ఎ. కె.శివాజి, వాల్తేర్ కార్యదర్శి అర్. వసంత రావు, జోనల్ నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, డిపో కమిటీలు హాజరు కాగా, భారీ స్థాయిలో ఉద్యోగులు, మహిళలు స్వచ్ఛందంగా టెంట్ కార్యక్రమంలో కూర్చోవడం జరిగింది.

మరింత ఎక్కువగా రైతు రుణాలు మంజూరు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు మరింత ఎక్కువగా రైతు రుణాలు మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండల సమావేశంలో చైర్మన్ చిక్కాల రామారావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కల్పించే రుణ సదుపాయాలను గూర్చి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అర్హత ఉన్న వారిలో అవసరమైన వారందరికీ వ్యవసాయ పశునంవర్ధక మత్స్య ఉద్యానవన, బిందు సేద్య మొదలగు శాఖలకు సంబంధించి రుణాలను సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీలైనంత ఎక్కువ మందికి రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన రుణాల విషయంలో పిఏం ఈజిపి సంస్థలైన కెవిఐసి, డిఐసి అధికారుల సమన్వయంతో రుణ ధరభాస్తులను ఎక్కువ శాతం మంజూరు చేయించాలన్నారు. పంటలు దిగుబడి శాతం పెంచేందుకు, మార్కెటింగ్ చేసేందుకు రైతులు వ్యాపార సంస్థలకు అవగాహనతో రైతులకు మేలు చేసే విధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, వివిధ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు అధికారులు దిశానిర్దేశం చేయాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సలహా మండలి సభ్యులు ఎస్.రమణ, ఏ.సూరి అప్పారావు వ్యవసాయ శాఖ జేడీ మోహనరావు, సహకార బ్యాంకు మేనేజర్ వర్మ, పశు సంవర్ధక శాఖ జెడి ప్రసాద రావు, మత్స్య శాఖ డిడి ప్రసాద్, ఉద్యానవన శాఖ డిడి ప్రభాకర్ రావు, ఏపీఎంఎంపీ ఏడి జీవీ లక్ష్మి, డీఎస్ఓ కె.వి.ఎల్.ఎన్.మూర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, తదితర శాఖల అధికారులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

సూరిశెట్టి ఆశీస్సులు అందుకున్న మలసాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సీనియర్ రాజకీయ నాయకులు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు ఇంటికి విచ్చేసి అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త మలసాల భరత్ రమణ అప్పారావు ఆశీస్సులు అందుకున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని భరత్ కోరారు. పార్టీ ఆవిర్భావం నుంచి జెండాలు మోసిన ప్రతి కార్యకర్తను కలిసి ఆప్యాయతతో పలకరించాలని, చిరునవ్వుతో పలకరిస్తే కార్యకర్త పొంగిపోతాడని, గుండెల్లో పెట్టుకుంటే సరిపోదని, గెలిచిన తర్వాత వారికి సరియైన గుర్తింపు యిస్తేనే ఏ నాయకుడైన పదికాలాలపాటు రాజకీయాల్లో మన గలుగుతారని రమణ అప్పారావు అన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్య మంత్రిగా మరల జగన్ మోహన్ రెడ్డి రావటం ఖాయమని రమణ అప్పారావు అన్నారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కాంద్రేగుల యశ్వంత్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ గంగుపాం నాగేశ్వరరావు, మలసాలకుమార్ రాజా, సూర్య నారాయణ స్వామి దేవాలయ అధ్యక్షులు కే.ఎం.నాయుడు, పట్టణ యువజన అధ్యక్షులు వేగి త్రినాథ్ అప్పారావును కలిశారు.

తప్పిపోయిన పిల్లల ఆచూకీ కోసం చర్యలు చేపట్టాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): తప్పిపోయిన పిల్లల ఆచూకీ కోసం చర్యలు చేపట్టాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదరరావు అన్నారు. పార్వతీపురం మండల న్యాయసేవా కమిటి ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో పోలీసు అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పిపోయిన, ఆచూకీ తెలియని పిల్లలు, మహిళలపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ పక్కాగా చేయాలని అన్నారు. మహిళలను వివిధ మార్గాల్లో నమ్మించి మోసం చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయని వాటిపై నిఘా ఉండాలని ఆయన సూచించారు. దేశ విదేశాలకు అక్రమ రవాణా వంటి అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్‌లు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ రమేష్, శిక్షణ డిఎస్పీ ఎం డి అజీజ్, సబ్ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం లోని శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల 188వ ఊంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు. అంపాలు గోపాల కృష్ణ శర్మ, పాండురు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఊంజల్ సేవలో పాల్గొన్న మళ్ల కాశీ విశ్వనాథ్ (చిన్నాజి) భాగ్య మహాలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు, అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వర అమృత వర్షిని సెంకకం శెట్టి సుజాత పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేద రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

జాతీయ స్థాయి ప్రాణ దాతలకు రూ. లక్ష అవార్డు, కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులను "గోల్డెన్ అవర్" సమయంలో ఆసుపత్రి లేదా ట్రామాకేర్ సెంటర్‌కు తరలించి తగిన చికిత్సను అందించడం ద్వారా ప్రాణాలను కాపాడిన ప్రాణదాతలకు ప్రభుత్వం రూ.5వేల నగదు, ప్రశంసా పత్రం ఇస్తారని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. శనివారం ఆయన తన చాంబర్లో నిర్వహించిన కార్యక్రమంలో "సురక్షతమైన రహదారి మీ జీవితానికి రక్ష-ప్రాణదాతల రక్షణ కొరకు మార్గదర్శకాలు" అనే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ తు.చ. తప్పక పాటించాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగినట్లయితే వారికి తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌టి బి.దయానిధి, జిల్లా రవాణా అధికారి కె.వి.ప్రకాష్ రావు, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

"అభిలాష" ప్రారంభం అయింది

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లా యంత్రాంగం యువతకు భరోసాగా నిలుచుటకు ప్రారంభించిన "అభిలాష" కార్యక్రమం పట్ల యువత అభిరుచి ప్రారంభం అయింది. జిల్లాలో 97 గ్రామ సచివాలయాలలో అభిలాష గ్రంధాలయాలు ప్రారంభం అయ్యాయి. యువతను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్నాయి. అభిలాష గ్రంధాలయాలలో 66 రకాల 12,804 పుస్తకాలు ఏర్పాటు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ఈ అభిలాష సామాజిక గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగ పడతాయి. యువతకు మంచి పుస్తకాలు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగింది. సివిల్స్, గ్రూప్ 1,2. యుపి ఎస్ సి, ఎస్సిఇఆర్టి, ఆర్ ఆర్ బి, బ్యాంకింగ్, జె ఇ ఇ, నీట్ తదితర పరీక్షలకు అవసరం అయ్యే పుస్తకాలను ఈ గ్రంధాలయాల్లో ఏర్పాటు చేశారు. అభిలాష గ్రంధాలయాలలో యువత తమ ఆసక్తి గల పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను పెద్ద ఎత్తున ఉపయోగించుకొంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "అభిలాష"తో తమ అభిలాష, అభిరుచి నెరవేరనుందని అన్నారు. వీరఘట్టం, కురుపాం, గుమ్మ, లక్ష్మీపురం, మక్కువ, సాలూరు తదితర మండలాల్లో మారుమూల సచివాలయాల్లో సైతం అభ్యర్థులు ఈ అవకాశం ఉపయోగించుకుంటున్నారు.

డ్రగ్ డి-అడిక్షన్ సెంటర్ లో ఉద్యోగాలకు ఆహ్వానం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఆసుపత్రివారి ఆధ్వర్యంలో డ్రగ్ డి - అడిక్షన్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న మూడు పోస్టులకు ఒక సంవత్సరం తాత్కాలిక ప్రాతిపదికన జరిపే నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యాధికారి, కౌన్సిలర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు అర్హత గలవారు తమ యొక్క అన్ని సర్టిఫికెట్లను దరఖాస్తునకు జతపరిచి సూపరింటెండెంట్ వారి కార్యాలయం జిల్లా ఆసుపత్రి అనకాపల్లిలో ఈనెల 30వ తేదీ సాయంత్రం గం.5-00ల లోపు అందించాలని చెప్పారు.

పోస్టులన్నీ ఓపెన్ కాంపిటేషన్ కేటగిరిలో నింపబడతాయన్నారు. దరఖాస్తు ఫారాలను www.anakapalli.ap.gov.inలో డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.

మాజీ మంత్రి దాడిని కలిసిన కసింకోట తెదేపా నాయకులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కసింకోట మండలం తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి ఆధ్వర్యంలో తేగాడ, చింతలపాలెం, తాళ్లపాలెం, ఉగ్గిన పాలెం, కన్నూరు పాలెం, తీడ, మోసయ్యపేట, చరకం, గోకివానిపాలెం, సుందరయ్యపేట, జి భీమవరం, పరవాడపాలెం, జమ్మాదులపాలెం గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు అనకాపల్లి రింగ్ రోడ్ లక్ష్మీనారాయణ నగర్ లో గల డివిఆర్ క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం వారితో వీరభద్ర రావు కొంతసేపు పలు విషయాలపై ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వేగి దొరబాబు, జిల్లా తెలుగు యువత అర్గనైజర్ ఓమ్మీ సత్యనారాయణ, మండల తెలుగు యువత అధ్యక్షులు చిదిరెడ్డి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ సిరికి సన్యాసినాయుడు, గొంతిని లోవ అప్పారావు, మాజీ సర్పంచ్ ఈశ్వరరావు, ద్వారపురెడ్డి సత్తిబాబు, ఏనుగుతుని పార్టీ అధ్యక్షులు మలసాల నానాజి, టిడిపి జిల్లా కార్యదర్శి గోకివాడ లోవకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ సిహెచ్ దుర్గాప్రసాద్, మాజీ పాలు ప్రెసిడెంట్ కరణం గోవింద, ఉగ్గిన పాలెం మాజీ ఎంపీటీసీ కలగా పార్వతి, చింతలపాలెం క్లస్టర్ ఇంచార్జ్ అనల తాతయ్య నాయుడు, మండల తెలుగు యువత కార్యదర్శి కర్రి రాజు, బోనాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దోమల వృద్ధిని అరికట్టేందుకు, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ జివిఎంసి ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శనివారం అయిన తన ఛాంబర్లో జివిఎంసి ప్రజారోగ్య అధికారులు, జిల్లా మలేరియా అధికారితో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు, దోమల వృద్ధిని అరికట్టుటకు చేపట్టిన చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ఇటీవల పారిశుధ్య కార్మికుల సమ్మె కారణంగా దోమలు ఎక్కువగా వృద్ధి చెంది డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటి నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో గత మూడు సంవత్సరాలకంటే ఈ సంవత్సరం డెంగ్యూ వ్యాధులు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. నగరంలో 2021-22 సంవత్సరంలో 53 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 2022-23 సంవత్సరంలో 56 డెంగ్యూ కేసులు, 2023-24 సంవత్సరంగాను ఇప్పటివరకు 26 డెంగ్యూ కేసులు మాత్రమే నమోదయ్యాయని, ఈ ఏడాది ప్రజలలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టినందున డెంగ్యూ వ్యాధి కేసులు తగ్గాయని తెలిపారు. జివిఎంసి పరిధిలో 726 మంది మలేరియా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, అందులో 200 మంది కార్మికులను ఏఎల్ఓ యాక్టివిటీ, స్ప్రేయింగ్, ఫాగింగ్ వంటి కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నామన్నారు. అదనంగా తాత్కాలిక పద్ధతిపై డెంగ్యూ వ్యాధుల నిర్మూలన కొరకు 399 మంది మలేరియా సిబ్బందిని తీసుకోవడం జరిగినదన్నారు. డెంగ్యూ కారణమయ్యే దోమలు వృద్ధి చెందకుండా అన్ని వార్డులలో ఆయిల్ బాల్స్ స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నగరంలో గల ప్రతి వార్డులో వారానికి ఒకసారి స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని, వార్డు వాలంటీర్లు, ఎఎన్ఎంలు, మలేరియా సిబ్బంది ద్వారా వారానికి ఒకసారి ప్రతి ఇంటిని సందర్శించి దోమల వృద్ధిని అరికట్టుటకు, సీజనల్ వ్యాధుల నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దోమల నిర్మూలన కార్యక్రమాలు చేపట్టినప్పుడు తప్పని సరిగా సంబంధిత వార్డు కార్పొరేటర్లకు తెలియపరచి, ప్రజలకు కల్పించవలసిన కార్యక్రమాలలో వారిని భాగస్వాములను చేయాలని అధికారులకు కమిషనర్ సూచించారు. దోమల వృద్ధిని అరికట్టుటకు నగరంలో ఉన్న చెరువులు, నీటి గుంటలలో 20 లక్షల గంభూసియ చేపలను విడుదలకు కేటాయించగా ఇప్పటికే 15 లక్షల గంభూసియ చేపలను విడుదల చేయడం జరిగిందని, మరో 5 లక్షలు గంభూసియ చేపలు విడుదల చేస్తామని కమిషనర్ తెలిపారు.

అలాగే ప్రతి ఒక్కరూ దోమల వృద్ధిని అరికట్టుటకు ప్రతి ఇంటిలో వాటర్ ట్యాంకులపై మూతలు ఏర్పాటు చేయాలని, ప్రతి శుక్రవారం విధిగా తమ ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను ఖాళీ చేసి, అరబెట్టి తాజాగా నింపుకోవాలన్నారు. ప్రతి ఇంటి పరిసరాలలో ఖాళీ సీసాలు, కొబ్బరి బొండాలు, ఫ్రిడ్జ్ వెనుక భాగంలో ట్రేలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని, సెప్టిక్ ట్యాంకుల యొక్క పైపులకు మెస్ లను ఏర్పాటు చేయాలని, కిటికీలకు దోమ తెరలు ఏర్పాటు చేసుకోవాలని, నిర్మాణంలో ఉన్న భవనాలు ఖాళీ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా చూడాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మలేరియా సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు నివాసితులు దోమల నిర్మూలనకు వారికి సహకరించి వారి సూచనలను తీసుకోవాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అపార్ట్మెంట్లు, కమ్యూనిటీ గార్డెన్స్ నందు మలేరియా సిబ్బంది ఇండ్లలోకి అనుమతించనందున వారు డెంగ్యూ కారణమైన లార్వాను గుర్తించేందుకు ఆటంకం ఏర్పడుతుందని జిల్లా మలేరియా అధికారి తులసి కమిషనర్ కు తెలియజేయగా కమిషనర్ స్పందిస్తూ, అందుకు నివాసితులు మలేరియా సిబ్బందిని దోమల వృద్ధిని అరికట్టే చర్యలు చేపట్టుటకు నివాసితులు మలేరియా సిబ్బందిని ఇండ్లలోకి అనుమతించేలా నివాసిత సంక్షేమ సంఘ సభ్యులకు తెలియపరచి వారిని భాగస్వామ్యం చేయాలని కమిషనర్ అధికారులకు తెలిపారు.

ఈ సమీక్షలో అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసి రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, బయాలజిస్ట్ సాంభమూర్తి, మలేరియా ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 27న భీమిలిలో జరుగు సీఎం జగన్ బహిరంగ సభను విజయవంతం చేయండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జరుగనున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం కైవసం చేసుకోవడం ఖాయమని అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైసీపీ క్యాంపు కార్యాలయంలో శనివారం వైసిపి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన అనకాపల్లి నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భరత్ కుమార్ మాట్లాడుతూ పార్టీలో అంకితభావం, కష్టించి పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని పార్టీకివెన్ను దన్నుగా నిలిచేది కార్యకర్తలేనని అన్నారు . 2024 సార్వత్రిక ఎన్నికలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర నుంచి ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నారని ఆయన వెల్లడించారు. దీనిలో భాగంగా ఈనెల 27న భీమిలిలో ఉత్తరాంధ్ర స్థాయిలో భారీ ఎత్తున కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో పార్టీ నేతలు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా తనను అందరూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో సమస్యలు ఏమైనా ఉంటే పార్టీ నేతలు కార్యకర్తలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. .. భీమిలి సభకు అనకాపల్లి నియోజకవర్గ నుంచి సుమారు 100 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి సచివాలయం నుంచి విధిగా ఒక బస్సు బయలుదేరేలా పార్టీ నాయకులు కార్య కర్తలు చొరవ తీసుకోవాలని సూచించారు. అనం తరం వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోఈనెల 27న భీమిలిలో జరపాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించిం దన్నారు. ఈ మేరకు అనకాపల్లి నియోజక వర్గంలోని ప్రతి సచివాలయం నుంచి ఒక బస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనకాపల్లి నియోజక వర్గానికి సంబంధించి 5000 మందికి తగ్గకుండా సభకు తరలిరావాలని పార్టీ ఆదేశించిదన్నారు. కాగా పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు, దేవస్థానాల చైర్మన్లు, డైరెక్టర్లు భీమిలి బహిరంగ సభకు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి నూరిబాబు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్య నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిసెట్టి రమణ అప్పారావు, కార్యదర్శి జాజుల రమేష్, నగర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, కసింకోట జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, శ్రీ సూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ,సత్యనారాయణమూర్తి దేవ స్థానం చైర్మన్ కేఏం నాయుడు, శ్రీ భోగ లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆళ్ళ నాగేశ్వరరావు, శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నుదురుపాటి తాతాజి, వైసిపి అనకాపల్లి పట్టణ యువజన విభాగం అధ్యక్షులు వేగి శ్రీనాథ్, మలసాల రమణరావు, మలసాల కుమార్ రాజా, మలసాల కిషోర్, వైసీపీ రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహారావు,, కోన ఉమ, తదితరులతోపాటుపెద్ద సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌరమ్మను దర్శించుకున్న జానకి రామరాజు దంపతులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి చెందిన అనకాపల్లి వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల మహత్సవం సందర్భంగా గౌరీ పరమేశ్వరులను వైకాపా అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకరామరాజు, కార్పొరేటర్ సునీత దంపతులు దర్శించుకున్నారు. వీరితోపాటు అనకాపల్లి శ్రీ సూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, శ్రీ భోగలింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు గౌరమ్మను దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి ఘనంగా స్వాగతం పలికి పూజలు చేయించి ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

అప్పలరాజు పురంలో గడప గడపకు డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సుమారు 724 గృహాలను సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి లబ్దిదారులకు సవివరంగా వివరించారు.

గ్రామంలో 99 మంది లబ్ధిదారులకు జగనన్న గృహాలు మంజూరు కాగా జల్ జీవన్ మిషన్ ద్వారా 1.72 కోట్లతో ఇంటికి కుళాయిలు ఏర్పాటులో భాగంగా 670 ఇళ్లకు కుళాయిలు ఏర్పాటు చేసి అదనపు నీటి అవసరాల నిమిత్తం 90 వేల లీటర్ల నీటి ట్యాంక్ ఏర్పాటు చేశామని తెలిపారు.

ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సంక్షేమ పథకాల ప్రత్యేక్ష , పరోక్ష ప్రజయోజనం ద్వారా గ్రామానికి 24,58,43,885/- కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు.

సుమారు నాలుగున్నర గంటలు గ్రామంతా నిర్విరామంగా కలియ తిరిగారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. అవ్వలా చెంత కూర్చొని ముచ్చటించారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కరించారు.

విగ్రహం ఆవిష్కరణ, నివాళి.

నూతన సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి భారీ విగ్రహాన్ని స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి ఆవిష్కరించిన అనంతరం భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

అప్పలరాజుపురం నుండి చీడికాద వరకు 1.70 కోట్ల రూపాయల PMGSY నిధులతో నిర్మించిన తారు రోడ్డును, శ్రీ లలితాదేవి ఆలయం సింహద్వారం నుండి సంతబయలు వరకు 50 లక్షల రూపాయల MGN-REGS నిధులతో నిర్మించిన తారు రోడ్డును,

గ్రామంలో 43.60 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని , 23.94 లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని,

20.80 లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హాస్పటల్ (క్లినిక్ హెల్త్ సెంటర్)ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి కురచా జయమ్మ, లాలం జానకి, పార్టీ అధ్యక్షులు రాజబాబు , యువజన విభాగం అధ్యక్షులు స్వామి నాయుడు. మండల, గ్రామస్థాయి నాయకులు, అధికారులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాంకేతికత సహకారంతో రైతులకు మెరుగైన సేవలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆధునిక సాంకేతిక సహకారంతో రైతులకు మెరుగైన సేవలందించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల రైతులకు సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సూచించారు. శనివారం సాయంత్రం తన ఛాంబర్లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి, ధాన్యం కొనుగోలు సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా వ్యవసాయి, అనుబంధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు అధికారులు కృషి చేయాలని హితవు పలికారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సవ్యంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 10 ప్రాక్యూర్ సెంటర్లలో ఆరు వేల టన్నులకు గాను 4,280 టన్నులు ప్రాక్యూర్ చేసినట్లు గుర్తు చేశారు. ఫిబ్రవరి రెండో వారంలోగా లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఫిబ్రవరి 15 లోగా రబీలో వేసిన పంటను మొత్తం ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అర్హత కలిగిన వారికి పంట రుణాలు రెన్యువల్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. విత్తనాలు, ఎరువులు ఆర్బీకే లలో నిత్యం అందుబాటులో ఉంచాలని సూచించారు.

వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డీవీఎ ప్రసాద్ రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, మండల, గ్రామ స్థాయిలో చర్చించిన విషయాలు జాయింట్ కలెక్టర్ కు చెప్పారు. పశు సంవర్ధక, ఉద్యానవన, పట్టు పరిశ్రమ ఇతర అనుబంధ శాఖలు పౌరసరఫరాల శాఖ అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పథకాలను గురించి వివరించారు.

సమావేశంలో పశు సంవర్ధక శాఖ జేడీ రామకృష్ణ , అసిస్టెంట్ ఎల్.డి.ఎం. రమణ బాబు, పౌర సరఫరాల కార్పొరేషన్ డీఎం రోజారాణి , ఉద్యానవన శాఖ అధికారి మన్మధరావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జివిఎంసి క్రికెట్ జట్టు ఘన విజయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో జివిఎంసి జట్టు 5 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిందని తెలిపారు. మొదటగా బ్యాటింగ్ చేసిన జివిఎంసి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 131 పరుగులు చేసిందన్నారు. హెచ్.పి.సి.ఎల్ తరపున మోహన్ కుమార్-4, విపేక్ సింగ్-2 వికెట్లు తీయగా, హెచ్.పి.సి.ఎల్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 126 పరుగులు మాత్రమే సాధించి ఓడిపోయిందన్నారు. జివిఎంసి తరపున సుబ్రమణ్యం-3, కెప్టెన్ శివ-2 వికెట్లు సాధించి జివిఎంసి విజయంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. జివిఎంసి జట్టు విజయంలో ముఖ్య పాత్ర పోషించిన సుబ్రమణ్యం, శివ లను జివిఎంసి కమిషనరు సిఎం సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు టీమ్ మేనేజర్ సన్నీ అభినందించారు.

ఘనంగా ప్రారంభమైన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర లోనే పేరుగాంచిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం తెల్లవారు జామున ప్రారంభమైంది. వేకువ జాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గౌరీ పరమేశ్వరులను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యుడు పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు, యువ నాయకుడు దాడి రత్నాకర్, వైకాపా అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, వైకాపా అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు సునీత దంపతులు, లీడర్ సంపాదకులు వివి రమణమూర్తి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు . ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గౌరీ పరమేశ్వరులను ఆలయ కమిటీ సభ్యులు నిలిపారు. రథం ఊరేగింపును 83వ వార్డు కార్పొరేటర్ బాజుల ప్రసన్న లక్ష్మి రమేష్ దంపతులు లాగి ప్రారంభించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన నేల వేషాలు రథయాత్రలో చోటుచేసుకున్నాయి. . సువిశాలమైన మెయిన్ రోడ్డు పై ఏర్పాటుచేసిన జాతర ను వేలాది మంది ప్రజలు కుటుంబ సమేతంగా విచ్చేసి తిలకించారు. ఇప్పటికే మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ కట్టౌట్లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. జాతరలో సందర్శకుల కోసం భారీ సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన భారీ మందుగుండు హంగామా అర్ధరాత్రి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాకాడ బాబు, కార్యదర్శి మద్దాల నూకరాజు, ఉపాధ్యక్షులు ఎన్ నర్సింగరావు, సహాయ కార్యదర్శి పనస శ్రీకాంత్, కోశాధికారి వేల్పుల గణేష్, వీధి పెద్దలు దొమరకు రామారావు, ముత్తా ఈశ్వరరావు, గరికి వెంకట్రావు, నల్లల్ల దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతి ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు తప్పక పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభంలో భాగంగా శనివారం ఉదయం ఆర్కే బీచ్ లోని కాళీమాత ఆలయం నుంచి హెల్మెట్ బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కూడా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని, రహదారి భద్రత నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలపై, భద్రతా నియమావళిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న మాసోత్సవాలు సత్ఫలితాలను ఇస్తాయని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. రోజు రోజుకూ రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రమాదాలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అధిక వేగం వల్ల ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని అందరూ జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ప్రమాదాల నివారణకు ఇలాంటి వేదికలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

రవాణా శాఖ జాయింట్ కమిషనర్ డా. వడ్డి సుందర్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, కచ్చితంగా క్రమశిక్షణ పాటించాలని సూచించారు. సీటు బెల్టు, హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి విధి కావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు.

ఉప రవాణా అధికారి రాజారత్నం మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగామని గుర్తు చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యపానం, అతి వేగం వల్ల అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు.

కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ జాయింట్ కమిషనర్, ఉప రవాణా అధికార్లతో కలిసి జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ హెల్మెట్ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించటంతో పాటు మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాస రావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రోడ్డు భద్రతా కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం సురక్షితం, సుఖప్రదం కావాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రయాణం సురక్షితం, సుఖప్రదం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో భద్రతా మాసోత్సవాల కరపత్రాలను విడుదల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వ తేదీ వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు జరుగుతాయన్నారు. రహదారి భద్రతాపై ప్రతి ఒక్కరూ విధిగా అవగాహన కలిగి ఉండాలి ఆయన పిలుపునిచ్చారు. రహదారి భద్రత నియమాలు పాటించాలని, కుటుంబాన్ని, ఆత్మీయులను గుర్తు పెట్టుకోవాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. జిల్లా రవాణా అధికారి సి మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా నిర్దేశిత తేదీలలో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ నెల 22వ తేదీన రహదారి భద్రతపై వాలంటీర్లను గుర్తించి పార్వతీపురం, సాలూరు, పాలకొండలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, 23, 24 తేదీలలో రహదారులపై గల బ్లాక్ స్పాట్ లపై పార్వతీపురంలో చర్చించడం జరుగుతుందని, 25, 27 తేదీలలో సాలూరు, పాలకొండలలో ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లతో రహదారి భద్రతాపై అవగాహనా వాక్ థాన్, 29న పార్వతీపురంలో డ్రైవర్లకు ఆరోగ్య, నేత్ర పరీక్షలు., 30, 31తేదీలలో పార్వతీపురం, సాలూరు, పాలకొండలలో విద్యా సంస్థల నిర్వాహకులు, డ్రైవర్లు, సరుకు రవాణా డ్రైవర్లకు అవగాహనా సదస్సులు., ఫిబ్రవరి 1 నుండి 3వ తేదీ వరకు పార్వతీపురం, సాలూరు, పాలకొండలలో మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ద్విచక్ర వాహన ర్యాలీ., 5,6 తేదీలలో పార్వతీపురంలో ఆపదలో ఆదుకునే చట్టాలపై అవగాహన., 8, 9 తేదీలలో పార్వతీపురం, సాలూరులో ఆటోమొబైల్ డీలర్లను భాగస్వామ్యం చేస్తూ ఆటో డ్రైవర్లకు అవగాహన., 12వ తేదీన పార్వతీపురంలో మోటారు వాహనాల చట్టం క్రింద రహదారి భద్రత నియమాలపై అవగాహన., 13వ తేదీన సాలూరులో ఆర్ టిసి, మాక్సీ కాబ్, మోటార్ కాబ్ తదితర ప్రజా రవాణా సాధనాల డ్రైవర్ల, యాజమాన్యాల భాగస్వామ్యంతో మహిళలకు అవగాహన., 14,15 తేదీలలో పార్వతీపురం, సాలూరులో మోటార్ వెహికల్ బీమాపై సదస్సులు., 16వ తేదీన పార్వతీపురం, సాలూరులో లారీ యాజమాన్యాలను భాగస్వామ్యం చేస్తూ సరుకు రవాణా వాహనాల డ్రైవర్లకు అవగాహన., 17వ తేదీన పాలకొండలో పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ నిర్వహణ., 19వ తేదీన పార్వతీపురంలో ముగింపు కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం శశి కుమార్, పాలన అధికారి జి సీతారాం, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎన్ రమేష్ కుమార్, జి సత్యనారాయణ, ఏ వర ప్రసాద్, బి కాశీరామ్ నాయక్, వైద్య అధికారి పి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆరిలోవలో ఉచిత వైద్య శిబిరం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జిమ్మర్ ఆసుపత్రి మరియు గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి సౌజన్యంతో ఎన్.టి.ఆర్. సేవా సమితి ట్రస్టు, ఎం.వి.వి.ఎస్. మూర్తి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 3 గంటల వరకూ 12 వార్డ్, పెద్దగదిలి కూడలి వద్ద విశాఖ మహానగరంలోని అన్ని వార్డులలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ట్రస్టు తరపున ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నాము. నిపుణులైన వైద్య సిబ్బందితో పాటు వైద్య పరికరాలను వైద్య పరీక్షల నిమిత్తం అదుబాటులో ఉంచనున్నాము. ఉచిత వైద్య శిబిరాలలో అందించు సేవలు. అన్ని రకాల దంత పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహ వ్యాధి పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, మహిళ, శిశు ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసిజి, ఉచిత వైద్య శిబిరం లో ఇచ్చిన కార్డు కలిగి ఉన్నవారికి గీతం ఆసుపత్రి నందు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో రోగులను పరీక్షించి, రోగ నిర్ధారణ అనంతరం వైద్యం జరిగే కాలంలో ఆసుపత్రిలో చేరిన వారికి ఉచితంగా (వికిత్సను, అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు మరియు మందులు) అందించడం జరుగుతుంది.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిరాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 21-01-2024, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమొనీ

:9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676